LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,263 | పేజీలు -12 | ఆదివారం - 18 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు,

# కాంగ్రెస్ తెచ్చిన కరువు

## 76 రోజుల పాటు కుంభకర్ణ నిద్రపోయింది రేవంత్ సర్కారు'

- సింగరేణి కుంభకోణంపై దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణకి ఆదేశించు: సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్
- మీడియా ముందు మాట్లాడుడు కాదు...బొగ్గు అంశంలోనే కాదు, దమ్ముంటే నువ్వు చేసిన అక్రమాలపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణకి ఆదేశించు
- 'నీ బామ్మర్ది సింగరేణిలో కొల్లగొట్టిన రూ.10 వేల కోట్ల కుంభకోణంపై విచారణకి ఆదేశించు
- ఆంధ్రాలో 700 కిలోమీటర్ల కిందిదాకా నీళ్లు తీసుకుఎతున్నారు
- 70 కిలోమీటర్ల దూరమున్న మహబూబ్‌నగర్‌కి కూడా నీళ్లు తీసుకుపోలేకపోతున్నాడు





హైదరాబాద్: ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు, అని ఎందుకు అంటున్నామో తెలుసా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు.'ఒక్కసారి గర్జిస్తున్న ఈ బాహుబలి పంపులు చూడండి. కేసీఆర్ నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన నార్లాపూర్ పంప్‌హౌస్‌లో ఉన్న 145 మెగావాట్ల పంపులు ఇవి. ప్రపంచంలో ఇంత పెద్ద ఇరిగేషన్ పంపులు మరెక్కడా లేవు. కృష్ణా నది మీదున్న శ్రీశైలం జలాశయానికి ఈ ఏడాది జూలై 29న ఇన్‌ఫ్లోలు ప్రారంభమయ్యాయి. కానీ 76 రోజుల పాటు కుంభకర్ణ నిద్రపోయింది మిగతా 2 లో

## భారీ సాయం కోసం భారత్‌కు నేపాల్.. బలేన్ షా టూర్‌పై ఆసక్తి



- బాలేంద్ర షా నవంబరు 22 లేదా 23న భారత్‌కు వచ్చే అవకాశం
- పునర్నిర్మాణానికి భారీ ఆర్థిక సాయం కోరుతున్న నేపాల్
- సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఒప్పందంపై చర్చలు
- మూడు కొత్త విమాన ప్రవేశ మార్గాలకు అనుమతి కోరుతున్న నేపాల్
- మూడు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించే అవకాశం



## కష్టకాలంలో రైతు కూలీలకు రూ.12 వేల హామీ నెరవేర్చాలి

- వచ్చే 8 నెలలు వర్షాలు లేవని తెలుస్తున్న నేపథ్యంలో ఇకనైనా వెంటనే మరమ్మతులు చేయించాలి
- ఉపాధి పనుల కోసం దూరప్రాంతాలకు వెళ్తున్న రైతు కూలీలు రోడ్డుప్రమాదాల్లో మరణిస్తున్నారు
- "ఉపాధి హామీలో పని దినాలు పెంచడం కోసం ఇప్పుడు కమిటీ వేస్తే కేంద్రానికి నివేదిక ఎప్పుడు ఇస్తారు
- అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావొస్తున్నా మేడిగడ్డ బ్యారేజీకి ఇంకా మరమ్మతులు చేయలేదు
- కల్వకుంట్ల కవిత డిమాండ్



## విద్యుత్, నీటిని పొదుపుగా వాడండి

- గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చాలా చలి ఉండేది
- ప్రస్తుతం అందుకు భిన్నంగా వాతావరణం ఉంది
- చలి నుంచి రక్షించుకునే రోజుల నుంచి వేడిమి నుంచి రక్షించుకునే రోజులు వచ్చాయి

హైదరాబాద్: ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బతుకమ్మ యంగ్ ఫిల్మ్‌మేకర్స్ అవార్డుల వేడుకలో డిప్యూటీ సీఎం పాల్గొని పురస్కారాలు అందజేశారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చాలా చలి ఉండేదని, ప్రస్తుతం అందుకు భిన్నంగా వాతావరణం ఉందని గుర్తు చేశారు. చలి నుంచి రక్షించుకునే రోజుల నుంచి వేడిమి నుంచి రక్షించుకునే రోజులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 20వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉందన్నారు.



## ఈవీఎంలు వద్దు, బ్యాలెట్ పేపర్లే కావాలి..

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి: డీఎంకే కీలక తీర్మానాలు

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రద్దు చేయాలని తీర్మానం
- ఎన్నికల అవకతవకలపై రాష్ట్రపతికి ఫిర్యాదుకు నిర్ణయం
- కాంగ్రెస్, టీవీకే పార్టీలది ద్వంద్వ వైఖరి అంటూ డీఎంకే విమర్శలు

# ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు

## టీడీపీ, వైసీపీలది ప్రతీకార రాజకీయమన్న షర్మిల

టీడీపీ, వైసీపీలపై షర్మిల ఫైర్

- స్థానిక ఎన్నికల్లో హింసపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- ఎన్నికల సంఘం, పోలీసుల తీరుపై ప్రశ్నలు
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్



అమరావతి: టీడీపీ, వైసీపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ,మిగతా 2 లో

# ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల కోసం

# టీడీపీ నుంచి మరో జాబితా

## మొత్తం 22 మంది అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించిన పార్టీ

- మున్సిపల్ పోరు: టీడీపీ రెండో జాబితా విడుదల.. మచిలీపట్నం మేయర్ అభ్యర్థి ఖరారు
- మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదా పేరు ఖరారు
- జాబితాలో 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్పర్సన్ అభ్యర్థులు
- తొలి జాబితాలో ఇప్పటికే 36 మందిని ప్రకటించిన టీడీపీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ తన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 22 మందితో కూడిన రెండో జాబితాను శనివారం అధికారికంగా విడుదల చేసింది. మచిలీపట్నం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థితో పాటు 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చైర్పర్సన్ అభ్యర్థుల పేర్లను ఈ జాబితాలో ఖరారు చేసింది. పార్టీ జాతీయ కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది. ఇటీవలే 36 మందితో మిగతా 2 లో



## విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ.. జనసేన తొలి జాబితా విడుదల

ఏలూరు : రెడ్డి అప్పలనాయుడు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులు, అమలాపురం: నల్లా శ్రీధర్,

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ తొలి జాబితాను విడుదల చేసింది. మేయర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థుల తొలి జాబితాను వెల్లడించింది. విజయవాడ మేయర్ జనసేన అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరును ప్రకటించింది.

మేయర్ అభ్యర్థులు

విజయవాడ: వంగవీటి రాధాకృష్ణ, ఏలూరు : రెడ్డి అప్పలనాయుడు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులు, అమలాపురం: నల్లా శ్రీధర్, చిలకలూరిపేట : తోట రాజేశ్వరి, గొల్లప్రోలు : కడారి తమ్మయ్యనాయుడు, నరసాపురం : కొత్తపల్లి శైలజ, నిడదవోలు : కల్లం జ్యోతి, పెడన: మట్టా శివపావని, పిఠాపురం: బీరా విజయ్ శేఖర్, పుత్తూరు: డి. ఏలుమలై, సాలూరు: గొర్లె విజయకుమారి, సామర్లకోట: పిట్టా జానకి రామారావు, తెనాలి: టి. వెంకటరమణారావు, తిరువూరు: పి.మాధవి.

## రాజధాని అమరావతి నిర్మాణానికి ఇవ్వనున్న ప్రపంచబ్యాంకు - ఏడీబీ



మరో రూ.15వేల కోట్ల రుణం

- రాజధానిలో మొత్తం రూ.1,00,912 కోట్లతో 141 ప్రాజెక్టులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ ప్రణాళికలు సిద్ధం
- ఆ నిధులను 2031 వరకు దశల వారీగా విడుదల
- ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇప్పటికే తొలి విడతలో రూ.15 వేల కోట్లు మంజూరు
- రాజధానిలో ఇప్పటికే రూ.52,362.44 కోట్ల విలువైన 102 పనులు



## ఘోర బస్సు ప్రమాదం.. లోయలో పడిన వాహనం, 8 మంది మృతి!

రాజస్థాన్‌లో బస్సు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి

మృతుల్లో ఐదుగురు మహిళలు, మరో 17 మందికి గాయాలు

భోపాల్ నుంచి ఖాటూ శ్యామ్‌కు వెళ్తుండగా ప్రమాదం

# తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర..

# చంద్రబాబు ప్లాన్‌కు రేవంత్ సహకారం

## తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ

- దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ
- గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- గోదావరి-కావేరి అనుసంధాన ప్రతిపాదనపై హరీశ్‌రావు అభ్యంతరం
- తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శ



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి,మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# ఆపదలో ఉన్న విద్యార్థికి కోలపల్లి ఉదయ్ సుందర్ రూ.25 వేల ఆర్థిక చేయూత

ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆగిపోకుండా అండగా నిలిచిన మానవతామూర్తి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 ( లోకల్ గైడ్ ప్రతినిధి) :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బీటెక్ విద్యార్థి జి. మితిల్ చదువుకు కోలపల్లి ఉదయ్ సుందర్ రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబంలో అనారోగ్య సమస్యలు, వైద్య ఖర్చుల కారణంగా కళాశాల ఫీజు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన, విద్యార్థి చదువు కొనసాగించేందుకు తనవంతు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.హైదరాబాద్‌లోని బోరంపేట డీఆర్‌కే కళాశాలలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న మితిల్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. రెండో సంవత్సరం ఫీజు చెల్లించలేని పరిస్థితి ఏర్పడటంతో విద్యార్థి పరీక్షలకు హాజరయ్యే విషయంలోనూ ఆందోళన నెలకొంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కోలపల్లి ఉదయ్ సుందర్ స్పందించి, విద్యార్థి భవిష్యత్తుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో కళాశాల ఫీజు కోసం రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు.అమెరికాలో నివసిస్తున్నప్పటికీ స్వదేశంలోని పేద కుటుంబాలు, ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న విద్యార్థులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కోలపల్లి ఉదయ్ సుందర్ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పంతో ఆయన చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి.కష్టకాలంలో తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని, కుమారుడి చదువు కోసం రూ.25 వేల ఆర్థిక సహాయం అందించిన కోలపల్లి ఉదయ్ సుందర్‌కు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరెంతోమంది పేద విద్యార్థులకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

# బస్సులో యువతికి తీవ్ర అస్వస్థత

సకాలంలో ఆసుపత్రికి తరలింపు.

మానవత్వం చాటుకున్న అబ్దుల్ హకీమ్.



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ) :** హైదరాబాద్ నుంచి గోదావరిఖనికి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో శనివారం ఒక యువతి అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురై స్పృహ కోల్పోయింది. తోటి ప్రయాణికుడైన అబ్దుల్ హకీమ్ తక్షణమే స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించడంతో ప్రాణపాయం తప్పింది.?వివరాల్లోకి వెళ్తే, ?హైదరాబాద్ నుంచి గోదావరిఖని వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సుల్తానాబాద్ సమీపంలోకి రాగానే, బస్సులో ప్రయాణిస్తున్న ఓ యువతికి అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి కిందపడిపోయి స్పృహ కోల్పోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.?ఆ సమయంలో అదే బస్సులో ప్రయాణిస్తున్న అబ్దుల్ హకీమ్ వెంటనే స్పందించి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా మానవతా దృక్పథంతో యువతిని సుల్తానాబాద్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఆమెకు తక్షణమే అత్యవసర వైద్య సేవలు అందించడంతో పరిస్థితి విషమించకుండా సురక్షితంగాబయటపడింది.ఆపద సమయంలో చాకచక్యంగా వ్యవహరించి, సకాలంలో వైద్యం అందేలా చూసి తోటి ప్రయాణికురాలి ప్రాణాలను కాపాడిన అబ్దుల్ హకీమ్‌ను స్థానికులు, ఆర్టీసీ సిబ్బంది తో పాటు తోటి ప్రయాణికులు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చూపిన మానవత్వం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

# బొర్రా అచ్చయ్యకు కాంగ్రెస్ నేతల ఘన అశ్రునివాళి

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలతో దశదినకర్మకు హాజరైన గుడిపూడి తిరుమలరావు



**కారేపల్లి, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్):** రొట్టమాకిరేవు గ్రామానికి చెందిన బొర్రా అచ్చయ్య దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు కార్యక్రమానికి హాజరైన ఆయన, అచ్చయ్య చిత్రపటానికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా అచ్చయ్య కుమారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొర్రా స్వామిని గుడిపూడి తిరుమలరావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అచ్చయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, రేగులగూడెం సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, నూకల మోహన్‌రావు, వార్డు సభ్యులు ఇరప నరసింహారావు, గ్రామ పెద్దలు ఇరప బక్కయ్య, చెవుల భద్రయ్య, మద్దబోయిన కోటయ్య, వెంకట నరసయ్య, పాపారావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని బొర్రా అచ్చయ్యకు నివాళులర్పించారు.

# గుంపెల్లగూడెంలో నూతన టెంట్ హౌస్ ప్రారంభం.. ముఖ్య అతిథిగా ఇమ్మడి

కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు



**కారేపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లి మండలం గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు భూక్యా కృష్ణ సాయి నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టి టెంట్ హౌస్‌ను ప్రారంభించి, భూక్యా కృష్ణ సాయి దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు నూతన వ్యాపారంలో కృష్ణ సాయి దంపతులు మంచి అభివృద్ధి సాధించాలని, వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన వ్యాపారాల ఏర్పాటుతో స్థానిక ప్రజలకు సేవలు అందించడంతో పాటు ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. కృష్ణ సాయి నూతన వ్యాపార ప్రారంభోత్సవానికి హాజరైన ఇమ్మడి తిరుపతిరావు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో కార్యక్రమంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో గుంపెల్లగూడెం సర్పంచ్ గూగులోతు కృష్ణవేణి, వీరబాబు, భూక్యా సాయి, సోమ్లా నాయక్, రామకృష్ణ, రామ తదితరులు పాల్గొన్నారు.

# సేవా ప్రస్థానానికి సముచిత గౌరవం.. సమీ గౌడ్‌కు ఘన సన్మానం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియామకంపై అజ్మీరా వీరన్న అభినందనలు



**కారేపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలానికి చెందిన సమీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమీ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా సింగరేణి మండల మాజీ టీఆర్ఎస్ కార్యదర్శి అజ్మీరా వీరన్న శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అజ్మీరా వీరన్న మాట్లాడుతూ.. సమీ గౌడ్ చిన్నతనం నుంచే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్నారని కొనియాడారు. ముఖ్యంగా పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తిగా సమీ గౌడ్‌కు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఆయన నియామకం కావడం సంతోషకరమని తెలిపారు. కొత్త బాధ్యతలతో ప్రజలకు మరింత చేరువై, సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో సమీ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు విశేష సేవలు అందించాలని అజ్మీరా వీరన్న ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన జనసత్తా వైరా నియోజకవర్గ ఆర్సీ ఇన్‌చార్జి భూక్యా రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో క్షిదిరమైన కాళ్లను రక్షిశీచి ప్రాణాలు కాపాడిన వైద్యబృందం




**లోకల్ గైడ్ (ప్రతినిధి) ఖమ్మం. అక్టోబర్ 16 :** యశోదా హాస్పిటల్స్ సోమాజిగూడలో క్లిష్టమైన పాలీట్రామా చికిత్సలో రోబోటిక్ ఖచ్చితత్వం మరియు అధునాతన లింబ్ సాల్వేజ్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. రోడ్డు ప్రమాదాలు (ఆా౦) భారతదేశంలో తీవ్రమైన గాయాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా కొనసాగుతున్నాయి. ఇవి తరచుగా "పాలీట్రామా" అనే పరిస్థితికి దారితీస్తాయి --- అంటే ఒకే సమయంలో రోగికి అనేక ప్రాణాపాయ గాయాలు కలగడం. వీటిలో తీవ్రమైన ఓపెన్ ఫ్రాక్చర్లు మరియు నలిగిపోయిన అవయవాలు అత్యంత సవాలు కలిగించేవి, తరచుగా అవయవాన్ని తొలగించే పరిస్థితికి దారి తీస్తాయి.ట్రామా కేర్‌ను పునర్నిర్వచించేందుకు యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడ తమ అధునాతన లింబ్ సాల్వేజ్ మరియు రీకన్‌స్ట్రక్షన్ కార్యక్రమాన్ని ప్రదర్శించింది. ఈ ప్రోగ్రామ్ అధిక ఖచ్చితత్వం గల రోబోటిక్ టెక్నాలజీని క్లిష్టమైన పునర్నిర్మాణ పద్ధతులతో సమన్వయం చేసి, గతంలో "రక్షించలేనివి"గా భావించిన అవయవాలను కూడా కాపాడుతుంది. సరిహద్దులను దాటుతూ: రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ ఒ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీట్రామా చికిత్సతో పాటు, యశోదా హాస్పిటల్స్ ఎలక్టివ్ ఆర్థోపెడిక్ ప్రక్రియల్లో కొత్త ప్రమాణాలను స్థాపిస్తోంది. డాక్టర్ కిరణ్ కె రెడ్డి బాదం నాయకత్వంలో, ఈ ఆసుపత్రి రోబోటిక్ సహాయంతో జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో ముందంజలో ఉంది. ఈ సాంకేతికత మోకాలి మరియు నడుం శస్త్రచికిత్సల్లో సూక్ష్మ స్థాయి ఖచ్చితత్వాన్ని అందించి, ఇంప్లాంట్ సరైన అమరిక, తక్కువ ఎముక నష్టం, మరియు శస్త్రచికిత్స అనంతరం నొప్పి గణనీయంగా తగ్గడానికి సహాయపడుతుంది.అదనంగా, ఈ ఆసుపత్రి అధునాతన ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీలో కూడా ముందంజలో ఉంది. ఈ "కీహోల్" విధానం ద్వారా చిన్న చీలికలతోనే డిస్క్ హెర్నియేషన్ మరియు స్పైనల్ స్టెనోసిస్ చికిత్స చేయవచ్చు. ఇది వెన్నెముక స్థిరత్వాన్ని కాపాడుతూ, రోగులు కొన్ని గంటల్లోనే నడవడానికి సహాయపడుతుంది. ఈ మినిమల్లీ ఇన్వేసివ్ విధానం వృద్ధులు లేదా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న రోగులకు కూడా సురక్షితంగా చికిత్స పొందే అవకాశాన్ని ఇస్తుంది.ఈ అభివృద్ధులపై మాట్లాడుతూ, యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడలో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కిరణ్ కె రెడ్డి బాదం తెలిపారు:"ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స రంగం ఖచ్చితమైన సాంకేతికతతో విప్లవాత్మక మార్పులను చూసింది. రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న అవయవం, జాయింట్ సమస్యలు, లేదా తీవ్రమైన వెన్నెముక సమస్యలు ఏవైనా కావొచ్చు --- మా దృష్టి 'అల్ట్రా-మినిమల్లీ ఇన్వేసివ్' చికిత్సపైనే ఉంటుంది. రోబోటిక్ మరియు ఎండోస్కోపిక్ పద్ధతులు మాకు అత్యంత ఖచ్చితత్వాన్ని ఇస్తాయి, ఇది రోగులకు వేగవంతమైన కోలుకోవడం మరియు మెరుగైన దీర్ఘకాలిక ఫలితాలను అందిస్తుంది. శస్త్రచికిత్స వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తూ చలనాన్ని పునరుద్ధరించడం మా లక్ష్యం.

# డాక్టర్ ఆనంద్ కుమార్‌కు 'గ్లోబల్ స్టార్ సేవారత్న ఎక్సలెన్స్ అవార్డు--2026'

20 ఏళ్లుగా నిస్వార్థ సమాజ సేవ..

సేవలను గుర్తించి ఘన సన్మానం

తాగునీరు, విద్యుత్, ఆహారాన్ని పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు డా. మణి మణి ఆనంద్ కుమార్

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి డా. మణి మణి ఆనంద్ కుమార్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** గత 20 సంవత్సరాలుగా వివిధ రంగాల్లో నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహబూబ్‌నగర్‌కు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, రక్తదాత, అన్నదాత, శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మనీ మనీ ఆనంద్ కుమార్‌కు 'గ్లోబల్ స్టార్ సేవారత్న ఎక్సలెన్స్ అవార్డు--2026' లభించింది. ఆయన సేవలను గుర్తించిన గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ అండ్ యోగా ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రతినిధులు ఘనంగా సత్కరించి ఈ అవార్డును ప్రదానం చేశారు.తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బతుకమ్మ పండుగ, విజయదశమి వేడుకల సందర్భంగా అక్టోబర్ 17న హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా వెంకట దీక్షితులు కళావేదికలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ అండ్ యోగా ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్ మల్లెపూల వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవులు, కళాకారులు, సమాజ సేవకులు, సినీ, టీవీ కళాకారులకు అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, సంస్థ చైర్మన్ మల్లెపూల వెంకట రమణ తదితర ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ ఆనంద్ కుమార్‌కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు గజమాలతో ఘనంగా సన్మానం చేశారు.

20 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు

డాక్టర్ ఆనంద్ కుమార్ గత రెండు దశాబ్దాలుగా రక్తదానం, అన్నదానం, పేదలకు సహాయం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం గతంలో ఉత్తమ సమాజ సేవా పురస్కారంతో సత్కరించింది. తాజాగా గ్లోబల్ స్టార్ సేవారత్న ఎక్సలెన్స్ అవార్డు--2026 లభించడంతో ఆయన సేవా కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించినట్లయింది.అవార్డు అందుకున్న అనంతరం డాక్టర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా తాను నిర్వహిస్తున్న నిస్వార్థ సేవా కార్యక్రమాలను గుర్తించి, గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ అండ్ యోగా ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్ మల్లెపూల వెంకట రమణ, సంస్థ సభ్యులు తనకు ఈ అవార్డు ప్రదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ సేవాకార్యక్రమాలనునిరంతరాయంగా కొనసాగిస్తానని తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి

ఈ సందర్భంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో నెలకొంటున్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు, ఆహార సంక్షోభం వంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామాలు, పట్టణాల్లోని సంఘాలు ముందస్తుగా అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు.తాగునీరు, విద్యుత్, ఆహారాన్ని పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎదురయ్యే సవాళ్లను సమష్టి కృషితో అధిగమించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే సంక్షోభ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవచ్చని అభిప్రాయపడ్డారు.కార్యక్రమానికి హాజరైన కవులు, కళాకారులు, సమాజ సేవకులు, ముఖ్య అతిథులు, సంస్థ సభ్యులు, పత్రికా ప్రతినిధులకు డాక్టర్ ఆనంద్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సమాజ సేవకు గుర్తింపుగా అవార్డు.. భవిష్యత్తులో మరింత సేవ చేయాలనే సంకల్పంతో డాక్టర్ ఆనంద్ కుమార్ ముందుకు సాగుతున్నారు.

# రైతుల విద్యుత్, సాగునీటి సమస్యలను పరిష్కరించాలి

బీజేపీ డిమాండ్

రాఘవపూర్ సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 17 (లోకల్ గైడ్) :** రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీటిని సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు, రైతులు పెద్దపల్లి మండలం రాఘవపూర్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.బీజేపీ రాష్ట్ర శాఖ, కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ, పెద్దపల్లి జిల్లా శాఖ పిలుపు మేరకు నిర్వహించిన ఈ ధర్నాలో వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు. రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తరచూ విద్యుత్ కోతలు విధించడంతో వ్యవసాయ మోటార్ల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, విద్యుత్ సరఫరా ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు తగిన సమయంలో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు.అలాగే ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీటిని ముందుగానే విడుదల చేసి ఉంటే రైతులకు ప్రయోజనం కలిగేదని, నీటిని సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.బీజేపీ కిసాన్ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, విద్యుత్ కోతల వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్, సాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో తూకం పేరుతో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో రైస్ మిల్లులపై అధికారులు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా, సాగునీరు, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, నిరంతర విద్యుత్ సరఫరా, సకాలంలో సాగునీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, యువ మోర్చా అధ్యక్షులు రామగిరి అఖిల్, కందుల శ్రీనివాస్, కల్లేపల్లి అంజి, వేణు, కుమార్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు..

# పెద్దపల్లిలో దసరా రోజున రావణ దహనం



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 17 (లోకల్ గైడ్) :** దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే రామ్‌లీలా (రావణ దహనం) ఏర్పాట్లను స్థానిక ప్రజాప్రతినిధులతో, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి దసరా జరిగే రావణ దహన కార్యక్రమానికి ప్రజలందరూ హాజరు కావాలని కోరిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు మరియు సింగిల్ విండో చైర్మన్ పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జలిగం రాకేష్

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జలిగం రాకేష్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** 131వ డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జలిగం రాకేష్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు.ఈ ఆహ్వానం మేరకు ఉత్సవాలకు హాజరైన జలిగం రాకేష్ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు మహేష్, ఖాలిల్, దుబాయ్ రాజు, హారన్ రెడ్డి, చరణ్, భాను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.జలిగం రాకేష్తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కుత్బుల్లాపూర్

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డీఈఈ కి ఘన సన్మానం

యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి..





**బోనకల్ : లోకల్ గైడ్ :** ఇరిగేషన్ సబ్ డివిజన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) ఎం. రత్నా గీతను టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు,ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి,ఏఈ సాంబరాజు లు మాట్లాడుతూ.. ఇరిగేషన్ శాఖ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. శాఖలో విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది పరస్పర సహకారంతో పనిచేస్తూ,ప్రజలకు మరియు రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఈఈ ఎం.రత్నా గీత నాయకత్వంలో బోనకల్ ఇరిగేషన్ సబ్ డివిజన్ మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈఈ ఎం.రత్నా గీతకు యూనియన్ నాయకులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేస్తూ,విధుల నిర్వహణలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు,శాఖాపరమైన అంశాల పరిష్కారంలో సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డితో పాటు బోనకల్ మండల బ్రాంచ్ నాయకులు మదర్,నవీన్, కృష్ణ,తిరుపతిరావు,వంశీ, సతీష్,ఇంతియాజ్,రెహానా సుల్తానా,విజయరాణి, తోటపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కతలలో డ్వాక్రా మహిళా సంఘ భవనానికి వైభవంగా భూమి పూజ!

ఎన్కతల గ్రామ సర్పంచ్ పటేల్ గారి శ్రీకాంత్ గౌడ్






**మోమిన్‌పేట్ (లోకల్ గైడ్):వికారాబాద్ జిల్లా :** మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో మహిళా సాధికారత దిశగా మరొక కీలక ముందడుగు పడింది. శనివారం ఎన్కతల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న డ్వాక్రా మహిళా సంఘ భవనానికి ఎన్కతల గ్రామ సర్పంచ్ పటేల్ గారి శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. మహిళా అభ్యున్నతికే ప్రాధాన్యం: సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా సర్పంచ్ పటేల్ గారి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... "గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘాలు ఎంతో తోడ్పడుతున్నాయి. ఈ నూతన భవన నిర్మాణం వల్ల గ్రామంలోని మహిళా సంఘాలు తమ సమావేశాలు, ఆర్థిక లావాదేవీలు మరియు వివిధ అభివృద్ధి కార్యకలాపాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి, మహిళల సాధికారతకు తమ పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. అంగరంగ వైభవంగా కార్యక్రమం ఈ భూమి పూజ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు విశేషంగా పాల్గొన్నారు. గ్రామ ఉపసర్పంచ్ లంబాడి సరోజ సురేష్, పంచాయతీ కార్యదర్శి ఆర్. నర్సిములు, ఏపీఎం మధుకర్, సముదాయ సమన్వయకర్త (సి.సి) వడ్ల.శ్రీనివాస్ చారి. మహిళా సంఘాల నాయకులు: మహిళా సంఘం అధ్యక్షురాలు ఏరువా ధనలక్ష్మి, బొడ్డు సంగీత, టుంగు నాగమణి, వివో ఏ లు, బేగరి జోత్స్న ,మ్యాతరి పోచమ్మ. గెంటేల మల్లేశం, కట్టెల నాగరాజ్ (కర్బార్), గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక పంచాయతీ సిబ్బంది, గ్రామానికి చెందిన పెద్దలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ,పంచాయతీ పాలకవర్గానికి మరియు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వంగూరి వాచకం- నవరత్నాలు

1. అవకాశం చేజారిందని
మొక్కు మానుకుంటారా
ముఖం మీద కోపంతో
ముక్కు కోసుకుంటారా.

2.ఎంత ఖరీదైనదైనా
కొనవచ్చు అద్దం
అది చూపించేదైతే
మన సొంత అందం.

3.సెల్ ఫోను
తెరిచారు
ఇల్లు తాళం
మరిచారు.

4.మనిషిని తింటే
క్రూర జంతువులు
మనిషి తింటే
కూర జంతువులు.

5.పిల్లలకు
ప్రాజెక్టు వర్కు
పెద్దలకు
పర్ఫెక్ట్ రిస్కు .

6.బయటికి వెళ్లాలంటే
అవుతుంది డర్
సూరన్న అయితే
అంటున్నాడుగా సుర్రు.

7.ఫోన్లో తలదూర్చితే
ఎవరికి వారే ఒక ద్వీపం
పక్కన ఉన్నా సరే
కనపడదు మరొకరి
రూపం.

8.అదును కోసం ఎదురు
చూస్తేనే ఫాయిదా
ఆమనికై ఆగిన కోయిల
తియ్యగా కూయదా.

9.కూలిన భవనాలు
రాలిన జనాల అవశేషాలు
గెలిచినా ఓడినా
మిగిలేది రగిలిన క్లేశాలు.

వంగూరి గంగిరెడ్డి
షాద్ నగర్
9652286270



## ఘన వ్యర్థాల నిర్వహణలో సామర్థ్య బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ

మధ్య అవగాహన ఒప్పందం.. స్థిరమైన, సర్క్యులర్ వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, అక్టోబర్ 17 :** నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒకరోజు సామర్థ్య నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీవీజ,ారాజ× మధ్య అవగాహన ఒప్పందాల మార్పిడి జరిగింది. ఈ ఒప్పందం ద్వారా సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేయడంతోపాటు, మున్సిపల్ అధికారుల నైపుణ్యాలను పెంపొందించడం, స్థిరమైన వ్యర్థ నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. జయేష్ రంజన్, ఐఏఎస్, మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారు. అలాగే, డాక్టర్ బి. జనార్దన్ రెడ్డి, ఐఏఎస్ (రిటైర్డ్),లో పట్టణ పరిపాలన, పర్యావరణం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నిపుణులు ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, వనరుల పునరుద్ధరణ, వ్యర్థాల నుంచి ఉపయోగకరమైన పదార్థాలను తిరిగి పొందడం, సర్క్యులర్ ఎకానమీ విధానాల అమలుపై చర్చించారు. వ్యర్థాలను కేవలం పారవేయాల్సిన పదార్థాలుగా కాకుండా, తిరిగి వినియోగించగల వనరులుగా మార్చడం సర్క్యులర్ ఎకానమీ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం చెత్తను మూలం వద్దే వేరు చేయడం, సమర్థవంతమైన సేకరణ వ్యవస్థ, శాస్త్రీయ ప్రాసెసింగ్, ప్రజల్లో అవగాహన, నిరంతర పర్యవేక్షణ కీలకం. మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఆచరణలో ఫలితాలను అందించాలంటే శిక్షణతోపాటు క్షేత్రస్థాయిలో వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, పునర్వినియోగం మెరుగుపడాలి. వ్యర్థాల నిర్వహణలో సాధించిన పురోగతిని కొలిచే విధానం, అధికారుల జవాబుదారీతనం కూడా అవసరం. పరిశుభ్రమైన, పచ్చని నగరాల నిర్మాణానికి అధికారుల నైపుణ్యాభివృద్ధి, సంస్థాగత సహకారం, ప్రజల భాగస్వామ్యం సమన్వయంతో ముందుకు సాగాలి.

## సద్దుల బతుకమ్మ దసరా పనులను పరిశీలిస్తున్న

మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 17 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో రేపు జరగబోయే సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దలు ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఊర పెద్ద చెరువు దగ్గర పలు వార్డులలోని బతుకమ్మ కూడలిలో కూడా మున్సిపల్ సిబ్బందిచే శానిటేషన్ పనులు చేపిస్తూ లైటింగ్ సిస్టం ఇతర మరమ్మత్తులు చేపిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్లు చింతల రాజు, జరిగే శ్రీనివాస్. కమిషనర్ రమేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 4 కోట్లతో బతుకమ్మ ఘాట్ కు శంకుస్థాపన - మున్నేరు వాగు వద్ద ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్, చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్





**లోకల్ గైడ్ అక్టోబర్17 మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణ కేంద్రం అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. పట్టణంలోని 16వ వార్డు పరిధిలో మున్నేరు వాగు వద్ద సుమారు రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ఈ బతుకమ్మ ఘాట్ ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది. మహిళలకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పండుగల సమయంలో ప్రజలకు మెరుగైన వసతులు అందించడమే ఈ నిర్మాణం ప్రధాన ఉద్దేశం. మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు ముందుకు సాగుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు మహబూబాబాద్ పట్టణ ప్రగతికి మరింత దోహదపడనున్నాయి. ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుర్ణపు సోమయ్య స్థానిక వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్, రెండవ వార్డ్ కౌన్సిలర్ అంబాల శివకుమార్,7వ వార్డు కౌన్సిలర్ నీరుటి లక్ష్మీనారాయణ, 22వ వార్డు కౌన్సిలర్ పద్మ ప్రవీణ్, 28వ వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు, సిపిఐ పార్టీ కౌన్సిలర్ బాబు, 27వ వార్డు కౌన్సిలర్ నిమ్మల మాధవి శ్రీనివాస్, 32వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ పర్వీన్ ఖలీల్ గారు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిపిఎం పార్టీ కార్యకర్తలు మహిళా మణులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## బొర్రా అచ్చయ్యకు కాంగ్రెస్, గిరిజన సంఘాల ఘన నివాళి

దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు



**కారేపల్లి, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్):** రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రొట్టమకు రేవు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర స్వామి తండ్రి బొర్రా అచ్చయ్య దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై అచ్చయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, సామాజిక నాయకులు పాల్గొని అచ్చయ్యకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ బానోత్ దేవల నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ పుల్లారావు, రేగులగూడెం సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి, గేటు కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, గిద్దవారిగూడెం సర్పంచ్ ఈసం వెంకటేశ్వర్లు, కొమ్ముగూడెం సర్పంచ్ భద్రం, గిరిజన సంఘాల నాయకులు రాంబాబు, రాంప్రసాద్, గ్రామ పెద్దలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్




**లోకల్ గైడ్ అక్టోబర్.17 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వ్యాధిగ్రస్తులకు అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. హాజరు పట్టికను, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను, లక్ష్యాల సాధన పురోగతిని పరిశీలించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని మరియు సిబ్బందిని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణ, చిన్నపిల్లల సంపూర్ణ టీకాల కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ వంటి ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు





**లోకల్ గైడ్ అక్టోబర్ 17మహబూబాబాద్:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో గాంధీపురం గ్రామంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డితో కలిసి అమ్మవారికి పూ జలు చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగ వేళ అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ యొక్క కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మురళి మాజీ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మురళి బాబు , శాలువాలతో మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ సత్కరించారు ఈ యొక్క కార్యక్రమంలో నాలుగవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దుర్గామాత భక్తులు, దుర్గామాత కమిటీ సభ్యులు,మహిళా మణులు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## 26 గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పించాలి

వీధి దీపాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు పరిష్కరించాలి : బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలో నెలకొన్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం చర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో వీధి దీపాలు, విద్యుత్ లైటింగ్, పారిశుద్ధ్యం, మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, తాగునీటి సరఫరా వంటి సమస్యలను గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు, భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇన్‌చార్జి మానే రామకృష్ణ, చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో-కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. చర్లలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కనుకు భద్రం, అలవాల కృష్ణ వినతిపత్రం అందజేయగా, మండలంలోని వివిధ గ్రామాల్లోనూ స్థానిక సమస్యల పరిష్కారం కోసం పార్టీ నాయకులు, యువకులు సంబంధిత పంచాయతీ అధికారులకు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. కొత్తగూడెం, కలివేరు, గొమ్ముగూడెం, లింగాపురం, గొంపల్లి, మొగళ్లపల్లి, సుబ్బంపేట, తిప్పాపురం, తేగడ తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు. మండలంలోని మొత్తం 26 గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీక సద్దుల బతుకమ్మ

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాచలం ఐటీడీఏ, డివిజన్ పరిధిలోని ఆదివాసీ గిరిజన గ్రామాల మహిళలకు, ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తెలిపారు. ఈ మేరకు శనివారం వారు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ ఎంతో పవిత్రమైనదని వారు పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలు ప్రారంభమైన రోజు నుంచి మహిళలు ప్రతిరోజూ వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కలిసి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఆనందంగా వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి, గ్రామంలోని మహిళలు, ప్రజలందరూ ఒకచోట చేరి గౌరమ్మకు పూజలు నిర్వహిస్తారని వివరించారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేస్తూ పరస్పరం సంతోషాలను పంచుకుంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల పరిధిలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తెలిపారు.

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పేటలో బి జె వై ఎం రాస్తా రోకో



**నారాయణపేట అక్టోబర్ 17:** నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బి కే వై ఎం నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో భరత్ కుమార్ అధ్యక్షతన యూత్ డిక్లరేషన్ పేరుతో తెలంగాణ యువతకు ఇచ్చిన హామీలను హామలు చెయ్యడం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరశిస్తూ నారాయణ పేట జిల్లా కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాస్తా రోకో చేసి నిరుద్యోగుల తరుపున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ పాల్గొని నిరుద్యోగుల తరు పున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఈ రాష్ట్ర నిరుద్యుగులందరికీ ఇచ్చిన హామీలలో భాగంగా నిరుద్యోగ భృతి, రాజీవ్ యువ వికాసం పథకం కానీ ఇతర హామీలను వెంబడే అమలు చేయాలని లేని డిమాండ్ చేశారు .లేకపోతే యువత పక్షాన రాబోవు రోజులలో బి జె వై ఎం ఏ ఉద్యమం చేసిన బిజెపి సంపూర్ణ మద్దతు ఇస్తుంది అని అన్నారు. వెంబడే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమం మరింత ఉధృతం దాల్చక ముందే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు ఎం. భరత్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన బి జె వై ఎం చేస్తున్న ప్రధాన డిమాండ్లను రాష్ట్ర ప్రభు త్వం ముందు ఉంచారు. 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వా లని, నిరుద్యోగులకు ఇస్తామన్న 4వేల రూ ల నిరుద్యోగ భృతి ఇవ్వాలని, రాజీవ్ యువ వికాస్ పథ కాన్ని అమలు చేయాలని ఈ హామీలను వెంబడే అమలు చేయాలని లేని యెడల జిల్లా వ్యాప్తంగా యువ మోర్చ కార్యకర్తలు ఉద్యమాన్ని మరింత ఉధృ తం చేస్తూ ముందుకు తీసు కెళతారని ప్రభుత్వాన్నీ హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో బి జె వై ఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రకాష్, మంజునాథ్ ,యువ మోర్చ జిల్లా పదాదికారులు వివిధ మండలాలకు చెంది న యువ మోర్చ అధ్యక్షు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుద్దబండ తండాలో టి ఆర్ ఎస్ చేరిన గిరిజనులు



**నారాయణపేట అక్టోబర్ 17:** నారాయణపేట నియోజకవర్గం, దామరగిద్ద మండల పరిధిలోని సుద్ద బండ తండాలో శనివారం పలువురు తండావాసులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. టి ఆర్ ఎస్ అధినేత్రి కే.కవిత నాయకత్వంలో ఏర్పాటు చేసిన ఈ పార్టీ అధికా రంలోకి వస్తే పాంచజన్యం సంకల్పం ద్వారా ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఉద్యోగాల కల్పన, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం వంటి లక్ష్యాలను అమలు చేయాలనే సంక ల్పంతో ముందుకు సాగు తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన పార్టీని నారాయణపేట నియోజకవర్గంతో పాటు జిల్లా స్థాయిలో బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని పార్టీ నారాయణపేట నియోజ కవర్గ ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అను గుణంగా పార్టీని అభివృద్ధి చేస్తూ, ప్రజలకు అండగా నిలుస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, అషన్‌పల్లి నారాయణరెడ్డి, పల్లెబండ నర్సింహులు, నర్సాపూర్ లాలప్ప, నర్సాపూర్ కుర్మయ్య గౌడ్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణోదేవినీ దర్శించుకున్న లైన్స్ క్లబ్ సభ్యులు



**నారాయణపేట అక్టోబర్ 17:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన వై ష్ణోదేవి నీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నారాయణపేట లైన్స్ క్లబ్ సభ్యులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ లైన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భత్తాడ్,లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ ఎచ్ ఎం ఉద్యోగుల సమ్మెకు సిపిఎం మద్దతు




**నారాయణపేట అక్టోబర్ 17:** ఎన్ ఎచ్ ఎంఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు సి పి ఎం నారా యణపేట జిల్లా కమిటీ శనివారం రోజు మద్దతు ప్రకటించింది. ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించా లని, సమాన పనికి సమాన వేతనం అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాల ని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని సి పి ఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయం లో ప్రాణాలకు తెగించి సేవలందించిన ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఉద్యోగుల పోరాటానికి సి పి ఎం అండగా ఉంటుందని తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎవరూ కడలచలేరు

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



**నారాయణపేట అక్టోబర్ 17:** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎవరూ కదల్చలేరని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.బంగ్లాదేశ్,శ్రీలంక,నేపాల్ ప్రభుత్వాలల 10 నెలల్లో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం అని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీవి దింపుడు కళ్లెం ఆశలని ఎద్దేవా చేశారు. ఇటీవల జరుగుతున్న సి జే పి ఉద్యమం,ప్రతిపక్షాల ఆందోళనను చూసి దేశ ప్రజలు అసహ్యించు కంటున్నారని అన్నారు. సిజేపి లహరే తిరంగా ఉద్యమానికి ఢిల్లీలో వేలమంది దేశ భక్తులు ప్రతి నినాదాలు చేస్తూ సిజెపి ఆందోళనను ఎదిరించారని అన్నారు.ఇప్పటికైనా ప్రతిపక్షాలు దేశ ప్రజల విశ్వాసాన్ని మన్నించి పార్లమెంటరీ విధానంలో ప్రజల మన్ననలు పొంది అధికారంలోకి రావాలని సూచించారు.కాగా నాడు నెహ్రూ ఓట్ చోరీ చేసి ఇందిరా గాంధీ ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసి నేడు అదే కాంగ్రెస్ పార్టీ నాయకులు నిందలు మోపడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓటమి పాలు అయినప్పు డల్లా రాహుల్ గాంధీ ఈ వి ఎం లను ఎన్నికల సంఘా న్ని నిందలు వేయడం పరిపాటిగా మారిందని విమర్శించా రు.రాహుల్ గాంధీ ఇండియా కూటమి నాయకులు రోజు ఢిల్లీలో ఆందోళనలు చేస్తూ ప్రజా జివితాలకు ఆటంకం కల్పి స్తున్నారనిఅన్నారు.ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ పై విమర్శలు చేయడం గురివింద తన నలుపు ఎరగదన్నట్లు గా ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలి చినప్పుడు ఒకలాగా ఒడి నప్పుడు నిందించడం దేశ ప్రజలు గ్రహిస్తూ కాంగ్రెస్ ను ప్రతి ఎన్నికల్లో దూరం పెడు తున్నారని ఆవిషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలు సుకోవాలన్నారు.రాజ్యాంగం పేరుతో అసత్య ప్రచా రం మానుకొక పోతే ప్రతి పక్షాలకు మరింత హీన గతి తప్పదని హెచ్చరించారు.

# పాలమూరుకు అన్యాయం చేస్తే సహించం

డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు నీటిని తరలించే యత్నం

పాలమూరు ప్రజల నీటి హక్కులను కాపాడాలి

పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్




**నారాయణపేట అక్టోబర్ 17:**పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేటాయించిన నీటిలోనుంచి డిండి ప్రాజెక్టు పేరుతో నల్ల గొండ జిల్లాకు నీటిని తరలించే ప్రయత్నాలను పాలమూరు ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట నియోజ కవర్గ ఇన్‌చార్జి, ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టుల సాధన సమితి (జేఏసీ) నాయకులు గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాకు నీటిని తరలించేందుకు ఎస్-ఎల్‌బీ సీ ద్వారా ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలించ కుండా,పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు నీటిపై ఆధార పడటం వెనుక ఉన్న ఉద్దే శాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సాగునీటి కోసం ఎదురుచూస్తున్న పాలమూరు రైతుల ప్రయో జనాలను పక్కనపెట్టి, ఇతర ప్రాంతాలకు నీటిని తరలించే నిర్ణయాలు తీసు కోవడం అన్యాయమని అన్నారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రూపొందించిన డిండి ప్రాజె క్టు ప్రతిపాదనలు పాలమూ రు--రంగారెడ్డి ప్రాజెక్టు నీటి హక్కులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని గవి నోళ్ల శ్రీనివాస్ ఆరోపించా రు. అప్పట్లో కాలువల పనులుప్రారంభమైనప్పటికీ, ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతతో పనులు నిలి చిపోయాయని పేర్కొన్నా రు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా నాయకుల ఒత్తిడికి తలొగ్గి డిండి ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందాల్సిన రైతులకు అన్యాయం జరిగితే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

**పాలమూరు పెండింగ్ ప్రాజె క్టులను వెంటనే పూర్తి చేసి**

పాలమూరు ప్రజల నీటి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందని అన్నారు. ఉమ్మడి పాల మూరు జిల్లాలో ఏళ్ల తర బడి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం లో జాప్యాన్ని నివారించి, రైతులకు సాగునీరు అందిం చేలా అవసరమైన నిధులు విడుదల చేసి, పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టా లని కోరారు. పాలమూరు-- రంగారెడ్డి ఎత్తిపోతల పథ కాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, కాలువల పను లను పూర్తి చేసి బీడు భూములకు నీరందించాల ని అన్నారు. పాలమూరు రైతుల త్యాగాలను, ఈ ప్రాంత ప్రజల సాగునీటి అవసరాలను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు.డిండి ప్రాజెక్టు పనులను అడ్డుకోకుండా పాలమూరు ప్రయోజనా లకు విరుద్ధంగా వ్యవహ రిస్తే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వస్తుందని గవినోళ్ల శ్రీనివాస్ హెచ్చరించారు. పాలమూరు నీటి హక్కుల పరిరక్షణ కోసం రైతులు, ప్రజలు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.పాలమూరు నీటి హక్కుల విషయం లో రాజీ పడే ప్రసక్తే లేదు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి, ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

## భక్తితో ఆలయానికి రూ.50 వేల విలువైన ఇత్తడి పూజా సామగ్రి అందజేత

దాతలకు ఆలయ మర్యాదలతో సత్కారం..

ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తేగడ గ్రామంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయానికి తెనాలికి చెందిన తిరుమలపూడి నాగదుర్గ, ఆమె కుమారుడు విజయ్ వర్ధన్, కుమార్తె పూజశ్రీ రూ.50 వేల విలువైన ఇత్తడి పూజా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి ఏకహారతి, ద్విహారతి, త్రిహారతి, చతుర్హారతి, పంచహారతి, వ్యాఘ్రహారతి, నక్షత్ర హారతులతో పాటు ఇత్తడి తాంబూలాలు, బిందెలు, కుందులు, సెటారీ, పంచపాత్రలు, స్వామివారి అభిషేకానికి ఉపయోగించే ఇత్తడి పళ్లెం, నివేదన కోసం ఇత్తడి గిన్నె తదితర సామగ్రిని సమర్పించారు. నాణ్యమైన, మందపాటి ఇత్తడితో తయారు చేసిన ఈ పూజా సామగ్రిని ఆలయానికి అందజేయడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్వాహకులు యల్లమందల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు భాను ప్రకాష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు అందజేసిన ఇత్తడి సామగ్రికి సంప్రోక్షణ చేసి, గణపతి పూజ, రుద్రాభిషేకం, భద్రకాళీ అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం దాతలకు ఆశీర్వచనం అందజేసి, ఆలయ మర్యాదలతో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో యల్లమందల జగదీష్, శివ ప్రతాప్, జ్యోత్స్న రమణి, భావన, ప్రవీణ్ కుమార్, పేకేటి సుబ్బారావు, మాధురి, విద్య, శ్రీ సాయి, శృతి, మద్ది భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని పోలీసు ఉద్యోగాలు సాధించాలి : ఐటీడీఏ పీవో రాహుల్

ఐటీడీఏ ఆధ్వర్యంలో 100 మంది అభ్యర్థులకు 60 రోజుల కోచింగ్



**భద్రాచలం, న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో గిరిజన నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాలు సాధించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. పోలీసు ఉద్యోగాలే లక్ష్యంగా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో పీఎంఆర్‌సీ భవన సమావేశ మందిరంలో పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన గ్రామాలు, నిరుపేద కుటుంబాలు, గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పోలీసు, ఎస్ఐ శిక్షణ కోసం మొత్తం 324 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, స్క్రీనింగ్ పరీక్ష ద్వారా 100 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో 67 మంది పురుషులు, 33 మంది మహిళలు ఉన్నారని వెల్లడించారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, అధ్యయన సామగ్రి అందించడంతో పాటు నిపుణులైన అధ్యాపకులతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనుభవజ్ఞులైన శారీరక శిక్షణ నిపుణుల ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేకంగా వ్యాయామ శిక్షణ నిర్వహిస్తూ 60 రోజుల పాటు కోచింగ్ ఇవ్వనున్నట్లు వివరించారు. ఐటీడీఏ అధికారుల పర్యవేక్షణలో అభ్యర్థులకు ఉచితంగా శారీరక దారుఢ్య శిక్షణ కూడా అందిస్తామని తెలిపారు. అభ్యర్థులు క్రమశిక్షణతో కృషి చేసి పోలీసు ఉద్యోగాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పీవో రాహుల్ ఆకాంక్షించారు. ఐటీడీఏ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి చందన, పీఏటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఏసీఎంవో రమేష్, క్రీడల అధికారి గోపాలరావు, సర్వేశ్వరరావు దొర, మోహన్, వసంత్, పార్వతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గీతం జాతీయ ఏఐ ఛాలెంజ్ 2026 ప్రకటన.. 20 లక్షల వరకు నగదు పురస్కారాలు

-తొలి బహుమతి రూ. 9 లక్షలు..

విద్యార్థులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవకాశం

GITAM
DEEMED TO BE UNIVERSITY

**పఠాన్ చేరు, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంటర్మీడియట్ o2, డిగ్రీ విద్యార్థుల కోసం గీతం జాతీయ ఏఐ ఛాలెంజ్ 2026 ను ప్రకటించింది. 'కృత్రిమ మేధస్సుతో నిర్మించండి, జాతీయ స్థాయిలో పోటీపడండి' అనే ఇతివృత్తంతో ఈ పోటీ జరుగుతోంది. నిజ జీవిత సమస్యలకు వినూత్నమైన, ఏఐ ఆధారిత పరిష్కారాలు అభివృద్ధి చేసేందుకు భారతదేశ వ్యాప్తంగా ఉన్న 11, 12 తరగతులు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను ఆహ్వానిస్తోంది."ముఖ్యాంశాలు" లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎఎల్ఎంఎస్), ఏఐ ఏపీఐలు, కస్టమ్ మోడల్స్, ఆటోమేషన్ టూల్స్, ఓపెన్-సోర్స్ ప్లాట్ ఫారాలు, ఏఐ ఏజెంట్ల వంటి సాంకేతికతలను ఉపయోగించి ఆచరణాత్మక పరిష్కారాలు అభివృద్ధి చేయడమే లక్ష్యం. వ్యక్తిగతంగా లేదా గరిష్టంగా నలుగురు సభ్యుల బృందంగా "అన్ స్టాప్ ద్వారా" ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చు. పాల్గొనేవారు తమ ఆలోచనను, నమూనా (ప్రోటోటైప్) ను ఐదు స్లైడ్ల పిచ్ డెక్ లో - సమస్య వివరణ, ప్రాముఖ్యత, ఏఐ అనుసంధానం, డెమో లేదా ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తో ప్రదర్శించాలి. "పోటీ దశలు" టాప్ 200 జట్లతో ఆన్ లైన్ క్వార్టర్-ఫైనల్స్, గీతం ప్రాంగణంలో టాప్ 100 జట్లతో ఆఫ్ లైన్ సెమీ-ఫైనల్స్, టాప్ 20 జట్లతో గ్రాండ్ ఫైనల్. నిపుణుల జ్యూరీ ప్యానెళ్ల ముందు ప్రదర్శన, స్ట్రాటజీ వర్క్ షాపులు, పిచింగ్ సెషన్లు ఉంటాయి. "బహుమతులు" మొత్తం రూ.20 లక్షలు. విజేత జట్టుకు రూ. 9 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 6 లక్షలు, తృతీయ బహుమతి రూ. 3 లక్షలు, ఇద్దరు రన్నరప్ జట్లకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున. అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు. యువతలో సృజనాత్మకత, సాంకేతిక ఆవిష్కరణ, వ్యవస్థాపక ఆలోచనను పెంపొందించడమే ఈ ఛాలెంజ్ లక్ష్యం.

## రేషన్ డీలర్ల సంక్షేమానికి కృషి చేస్తా

జిల్లా అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్తాకు ఘన సన్మానం





**మిడ్జిల్ అక్టోబర్ 17(లోకల్ గైడ్ ):** ఇటీవల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్నం సత్యనారాయణ గుప్తాను శనివారం మిడ్జిల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, డీటీ రవికాంత్, అధికారులు రఘు, అంబికతో పాటు నాయకులు వెంకటయ్య, మల్లికార్జున్ రెడ్డి, డోలు శ్రీనివాసులు, విజయాజీ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, వారి హక్కుల పరిరక్షణకు ముందుండి పోరాడతానని అన్నారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీలో రేషన్ డీలర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం, గౌరవం పెంపొందించేలా సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు. తనకు లభించిన ఈ బాధ్యతను అందరి సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు, రేషన్ డీలర్లు, వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో క్యాంపు కార్యాలయంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ దంపతులు పాల్గొని, ఐటీడీఏ నివాస గృహ సముదాయంలోని మహిళలు, చిన్నారులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు క్యాంపు కార్యాలయ ప్రాంగణానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. పూల పరిమళాలు, బతుకమ్మ పాటలతో పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలతో కలిసి పండుగలో పాల్గొన్న పీవో దంపతులు వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో బి.రాహుల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజించడం ద్వారా ప్రకృతి ప్రసాదించిన వనరుల పట్ల కృతజ్ఞతను చాటుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు సమాజంలో సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. తెలంగాణ పండుగల వైభవాన్ని కాపాడుకుంటూ సంప్రదాయాలను గర్వంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. మహిళలు కుటుంబానికి, సమాజానికి వెన్నెముకగా నిలుస్తారని, వారి సంతోషం, సంక్షేమం సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ వంటి వేడుకలు మహిళలందరినీ ఒకచోట చేర్చి ఆనందాన్ని పంచడంతో పాటు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ నివాస గృహ సముదాయంలోని మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'




**(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):నారాయణపేట అక్టోబర్ 17 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము లో భాగంగా శనివారం వారం నాటికి 107 రోజులకు చేరింది.లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది.రాకేష్ కుమార్ గౌడ్ కూతురు ఆశ్విక జన్మదినం సందర్భంగా స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో నేపథ్యంలో నీటి పొదుపు ఆవశ్యకం.. శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం పెంచాలి..సీఎంసీ

–నీటి వృథాను అరికట్టాలి, మురుగునీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించాలి

–సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్




**సైబరాబాద్, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసి) సూచించింది. శుద్ధి చేసిన మురుగునీటిని తాగునీటి అవసరం లేని పనులకు పునర్వినియోగించాలని కోరింది. మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్ టిపి) నిర్వాహకులు కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ, పూర్తి సామర్థ్యంతో వినియోగించుకోవాలని సూచించింది. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన నీటిని పార్కుల నిర్వహణ, మొక్కలకు నీరు పట్టడం, ల్యాండ్ స్కేపింగ్ వంటి అవసరాలకు వినియోగించాలని కోరింది. నిర్మాణ సంస్థలు, బిల్డర్లు, డెవలపర్లు సాంకేతికంగా అనుకూలంగా ఉండి, శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉన్నచోట నిర్మాణ పనులకు దానిని వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించింది. దీనివల్ల తాజా నీటిపై ఆధారపడటం తగ్గి, నీటి వనరులపై ఒత్తిడి తగ్గుతుందని పేర్కొంది. అపార్ట్ మెంట్లు, వాణిజ్య సముదాయాలు, ఇతర సంస్థల నిర్వాహకులు స్థానిక వాతావరణానికి అనువైన మొక్కలను పెంచడం, సమర్థవంతమైన నీటిపారుదల వ్యవస్థలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను సక్రమంగా నిర్వహించాలని సూచించింది. ప్రజలు రోజువారీ అవసరాలలో నీటిని పొదుపుగా వాడాలని, లీకేజీలను వెంటనే సరిచేయాలని, వృథాను నివారించాలని సీఎంసీ విజ్ఞప్తి చేసింది. ఎల్ నినో నేపథ్యంలో నీటి పొదుపును దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చింది.

## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

–స్వయం సహాయక సంఘాల 15 వందల మంది మహిళలతో బతుకమ్మ సంబరాలు



**సైబరాబాద్, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని సర్కిళ్లకు చెందిన స్వయం సహాయక సంఘాలకు చెందిన సుమారు 15 వందల మంది మహిళలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ సమాజ అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కమిషనర్లు, ముఖ్య నగర ప్రణాళికాధికారి, ముఖ్య ఇంజనీర్, జోనల్ కమిషనర్లు, ప్రజా సంబంధాల అధికారి, ఉప కమిషనర్లు, పథక సంచాలకులు, సమాజ నిర్వాహకులు, వనరుల వ్యక్తులు, ఇతర అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలు తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, మహిళల ఐక్యతను, సామూహిక భాగస్వామ్యాన్ని చాటిచెప్పాయి. వివిధ సర్కిళ్లకు చెందిన మహిళలు ఒకే వేదికపై కలుసుకుని పరస్పర ఐక్యతను, సామాజిక బంధాలను బలోపేతం చేసుకోవడానికి ఈ వేడుకలు మంచి అవకాశాన్ని కల్పించాయి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, తెలంగాణ సంప్రదాయ పండుగలను పరిరక్షించడం పట్ల కార్పొరేషన్ కు ఉన్న నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. మహిళలు, అధికారులు, సిబ్బంది ఉత్సాహభరిత భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

## సీనియర్ నాయకులు కొట్టేరు శ్రీనివాస రెడ్డి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** చర్ల మండలానికి చెందిన సీనియర్ నాయకులు కోటేరు శ్రీనివాస రెడ్డి గృహప్రవేశ వేడుకలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన శ్రీనివాస రెడ్డి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నూతన గృహప్రవేశం ఆ కుటుంబంలో ఆనందాన్ని, సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. నూతన గృహం సుఖశాంతులకు నిలయంగా, సిరిసంపదలకు ఆలవాలంగా నిలవాలని, కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డిప్యూటీ సీఎం పర్యటనకు సింగరేణి సర్పంచులు సన్నద్ధం కావాలి! రంజిత్ కుమార్

కాంగ్రెస్ శ్రేణులకు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్ పిలుపు.. నాచారం సభకు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి



**కారేపల్లి, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం (అక్టోబర్ 18) ఏన్కూరు మండలం నాచారం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో సింగరేణి మండలంలోని సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు నాచారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఉప ముఖ్యమంత్రి దర్శించుకోనున్నారని, అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఉదయం 11.30 గంటలకు జరిగే సమావేశంతో పాటు వైరా నియోజకవర్గ పరిధిలోని సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్ఏలు) ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి మండల పరిధిలోని సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు సకాలంలో నాచారం గ్రామానికి చేరుకోవాలని భూక్యా రంజిత్ కుమార్ కోరారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో వ్యవహరించాలని, నాయకులు, ప్రజాప్రతినిధులు సమయపాలన పాటిస్తూ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణుల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, సింగరేణి మండలం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలనకు విస్తృత చర్యలు...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

పటిష్ట నిఘా పెట్టాలి...

శాఖలు సమన్వయంతో పనిచేయాలి

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అధికారితో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ – 17: లోకల్ గైడ్:** జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, వినియోగం, విక్రయాలను అరికట్టడానికి పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్, వైద్య–ఆరోగ్య, విద్య శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఎన్‌కార్డ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారుల నివేదిక ఆధారంగా జిల్లాలోని పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగంతో చదువులో వెనుకబడి, భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. మత్తు కోసం డబ్బుకోసం





నేరాలకు, దొంగతనాలకు పాల్పడే అవకాశం పెరుగుతుందని, కుటుంబాల్లో గొడవలు, మానసిక ఒత్తిడి, బంధాలు దెబ్బతింటాయని అన్నారు. మంచి సమాజం కొరకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 55 గంజాయి/డ్రగ్స్ కేసులు నమోదు చేయగా, 137 మంది నిందితులను అరెస్టు చేశారన్నారు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు మార్గాలు, జిల్లాలోని అంతర్రాష్ట్ర రవాణా మార్గాలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కేసులలో మూలాలు, సరఫరాదారులు, కొనుగోలుదారులను పూర్తి స్థాయిలో గుర్తించి, ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద కఠిన చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ కళాశాల వద్ద ప్రత్యేక పెట్రోలింగ్ చేపట్టాలన్నారు. స్కూల్స్ వద్ద చాక్లెట్ల అమ్మకాలపై నిఘా పెట్టాలని, తరచు దాడులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జిల్లాలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఇప్పటివరకు 57 అవగాహన సదస్సులు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ–డ్రగ్ క్లబ్‌ల ఏర్పాటు, నిర్వహణను నిర్బంధం చేయాలన్నారు. కళాశాలల నుండి హై స్కూల్ ల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. డ్రగ్స్ బారిన పడిన వారికి కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాసం కల్పించేందుకు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రత్యేక డీ–అడిక్షన్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్డ్ మత్తు బిళ్ళలు, ప్రిస్క్రిప్షన్ మందులు విక్రయించే మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1908 కి సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. ఫిరంగి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు దేవేందర్ రెడ్డి, అనిల్, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. వీరన్న, పోలీస్ ఇన్స్పెక్టర్ వి. విజయ రాంకుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## నవంబర్ చివరి నాటికి ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణం, తీగలవంతెన నిర్మాణాలు పూర్తి చేయాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వివిధ అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, అక్టోబర్ – 17: లోకల్ గైడ్:** ఖమ్మం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. శనివారం ఖమ్మం కాల్వొడ్డు వద్ద మున్నేరు నదిపై నిర్మాణంలో వున్న తీగల వంతెన పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి ఆయా నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. కళాశాల ప్రహరీ గోడ, హాస్టల్ భవనాలు, అంతర్గత రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల పనులను సమాంతరంగా చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పనుల విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చి ప్రభుత్వ వైద్య కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భవన నిర్మాణాలతో పాటు విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు తదితర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ముందుగా గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌కు సంబంధించిన విద్యుత్ పనులను పూర్తి చేసి వినియోగానికి సిద్ధం చేయాలని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌తో పాటు మిగిలిన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. నవంబర్ చివరి నాటికి వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని భవనాలను అవసరమైన వసతులతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.బాలికల హాస్టల్ నిర్మాణ తుది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. హాస్టల్‌లో అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించాలన్నారు. తుది దశలో ఉన్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన పనులను పరిశీలించిన కలెక్టర్, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వంతెనకు సంబంధించిన తుది దశ పనులన్నింటినీ నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులకు సూచించారు. రఘునాథపాలెంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రధాన భవనం, హాస్టల్ భవనాలు, వంటగది, భోజనశాల నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక వసతులు కల్పించేలా పనులు చేపట్టాలని, నిర్మాణాల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. నీటి సరఫరా కు సంబంధించి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ ఎస్ఈ యుగంధర్, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, వైద్య శాఖ అధికారులు, అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆటపాటలతో మహిళల సందడి.. 'ఐ లవ్ ఓదెల' లోగో ఆవిష్కరణ



**ఓదెల, అక్టోబర్ 17 (లోకల్ గైడ్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఓదెల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఓదెల గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం సాయంత్రం సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పూల పండుగను పురస్కరించుకొని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ప్రాంగణమంతా మహిళల సందడి, బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థాయి మహిళా ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సీసీలు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలంతా ఐకమత్యంతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామస్థాయిలో ఘనంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.

మహిళలకు ఆటల పోటీలు.. విజేతలకు బహుమతులు

బతుకమ్మ వేడుకల్లో భాగంగా మహిళల కోసం ప్రత్యేకంగా సరదా ఆటల పోటీలను నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజయం సాధించిన మహిళలకు సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మహిళల్లో ఉత్సాహాన్ని నింపుతూ, పండుగ వేడుకలను మరింత ఆనందదాయకంగా నిర్వహించారు. సంప్రదాయ పండుగలతో పాటు మహిళల మధ్య స్నేహభావం, ఐకమత్యం పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.




'ఐ లవ్ ఓదెల' బోర్డు ఆవిష్కరణ

బతుకమ్మ సంబరాల అనంతరం ఓదెల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ' బోర్డును సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్, పాలకవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. గ్రామంపై ప్రజలకు ఉన్న అభిమానాన్ని, గ్రామ ఐక్యతను, ఓదెల ప్రత్యేకతను చాటిచెప్పేలా ఈ బోర్డును ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల్లో తమ ఊరిపై గర్వభావాన్ని పెంపొందించడంతో పాటు, గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు పల్లెల్లో పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయవచ్చని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలు, మహిళల ఆటల పోటీలు, 'ఐ లవ్ ఓదెల' బోర్డు ఆవిష్కరణతో ఓదెల గ్రామ పంచాయతీ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్, పంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మణ్, ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, వార్డు సభ్యులు చింతం విజయ స్వామి, పెండం లక్ష్మీ ఓదెలు, బుద్ధ తిరుమల రవి, తోట ఉమామహేశ్వరి, సిరిగిరి ఎల్లక్క రాజారాం, గొర్ల శ్రీనివాస్, ముద్దసాని కిరణ్, చింతం తిరుపతి, రాచర్ల అశోక్, కొంద్ర లక్ష్మణ్, రాపెల్లి రాజయ్య, దూలం సదానందం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సీసీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# సరస్వతి రూపంలో భవానీ మాత దర్శనం.

- బసవన్న కట్టలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు.

- ముఖ్య అతిథిగా హాజరై మొక్కులు చెల్లించుకున్న పీఎస్‌సీఎస్ చైర్మన్ భీమ్‌శెట్టి అనిల్

- భక్తులకు అన్నదానం.. ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు.



**లోకల్ గైడ్/తాండూరు:** తాండూరు పట్టణంలోని బసవన్న కట్ట వద్ద భవానీ మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాలాల్ మండల పీఎస్‌సీఎస్ చైర్మన్ భీమ్‌శెట్టి అనిల్ హాజరై భవానీ మాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. ఈ సందర్భంగా చైర్మన్ భీమ్‌శెట్టి అనిల్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భవానీ మాతను ప్రార్థించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని, గ్రామాలు, పట్టణాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు ఐక్యతను చాటుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటం మురళీకృష్ణ, నగరేశ్వర దేవస్థానం చైర్మన్ భాను కుమార్, మాజీ చైర్మన్ రాధాపురం దాదాపురం సతీష్, లింగదల్లి రవికుమార్, పునీత్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు..

# పోలీసులకు డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్

-పోలీస్ యూనిఫామ్ గౌరవాన్ని కాపాడాలి.. ప్రైవేట్ కార్యక్రమాలలో డ్యాన్స్ లపై డీజీపీ ఆగ్రహం



**హైదరాబాద్, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** పోలీసులు యూనిఫామ్‌లో డ్యాన్స్ చేయడం, ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ పోలీసు అధికారులు, సిబ్బందిని తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో కొందరు పోలీసులు యూనిఫామ్‌లోనే డ్యాన్స్ చేస్తున్న వీడియోలు, సోషల్ మీడియా రీల్స్ నెట్టింట్లో వైరల్ గా మారాయి. దీనిపై పోలీసు శాఖ క్రమశిక్షణపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో డీజీపీ స్పందిస్తూ శుక్రవారం మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ యూనిఫామ్ అనేది కేవలం వస్త్రం కాదని, అది బాధ్యతకు, అధికారానికి, క్రమశిక్షణకు ప్రతీక అని డీజీపీ పేర్కొన్నారు. దాని గౌరవాన్ని, పవిత్రతను ప్రతి ఒక్కరూ కాపాడాలని సూచించారు. యూనిఫామ్‌లో ఉండి ప్రైవేట్ వేడుకలు, వినోద కార్యక్రమాలలో పాల్గొనడం నిబంధనల ఉల్లంఘన అవుతుందని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన సిబ్బందిపై కఠిన క్రమశిక్షణా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీనియర్ అధికారులు ఈ ఆదేశాలను అన్ని స్థాయిల సిబ్బందికి చేరవేసి, కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

# చందానగర్ లో ఎన్ హెచ్-65 విస్తరణ

# పనుల్లో వేగం పెంచండి..పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

-రూ.45 కోట్లతో 2.7 కిలోమీటర్ల రెండు లేన్ల రహదారి, సర్వీస్ రోడ్డు విస్తరణ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి (ఎన్ హెచ్-65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 2.7 కిలోమీటర్ల పొడవు 4 లేన్ల ప్రధాన రహదారి, 2 లేన్ల సర్వీస్ రోడ్డు విస్తరణ పనులను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. జాతీయ రహదారి నుండి శ్రీదేవి థియేటర్ రోడ్డుకు కలిపే లింక్ రోడ్డు, నాలాపై నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ..లింక్ రోడ్డు, బాక్స్ కల్వర్టు పనుల్లో వేగం పెంచాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కల్వర్టు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో, ఎక్కడా రాజీ లేకుండా, అలసత్వం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిత్యం ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్రాఫిక్ కష్టాల నుండి గట్టెక్కించేందుకు ప్రత్యామ్నాయ రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ట్రాఫిక్ రహిత సమాజం కోసమే రోడ్ల విస్తరణ చేపడుతున్నామని తెలిపారు. శ్రీదేవి థియేటర్ రోడ్డులో అసంపూర్తిగా మిగిలిన పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ బల్లా, తదితరులు పాల్గొన్నారు.

# పేట మెడికల్ కాలేజ్, జిల్లా

# ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**నారాయణపేట అక్టోబర్ 17:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా నారాయణ పేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ,ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి ప్రాంగ ణంలో 7వ రోజు శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య, డాక్టర్ బాలాజీ, డాక్టర్ రాఘవేంద్ర ఆధ్వ ర్యంలో ఈ వేడుకలు నిర్వ హించారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సంప్రదాయబద్ధమైన రంగు రంగుల చీరలు ధరించి, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ వేడుకల్లో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మహిళా ఉద్యో గులు పాల్గొని బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని మరింత శోభా యమానంగా మార్చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావిత రాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని ప్రభు త్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సి పాల్ డాక్టర్ కె. సంపత్ కుమార్ సింగ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ, విజయదశమి (దసరా) శుభాకాంక్షలు తెలిపారు.

# అనాథ బాలికకు అన్నగా అండ..

# కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ భరోసా!

**నాయనమ్మను కోల్పోయిన బొద్దుల అఖిలకు అండగా నిలిచి.. చదువు, భవిష్యత్తుకు భరోసా**

**కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేత**

**ధనముంటే సరిపోదు.. ఆపదలో ఆదుకునే గుణముండాలి: పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రు నాయక్**





**కేసముద్రం, అక్టోబరు 12:** కన్నవారికి దూరమై , నాయనమ్మే సర్వస్వంగా బతుకుతున్న ఆ బాలికకు ఆ ఆసరా కూడా దూరమైంది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బొద్దుల అఖిలకు కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ అండగా నిలిచారు. 'నువ్వు ఒంటరిదానివి కాదు.. నీకు అన్నగా నేనున్నా' అంటూ ఆప్యాయంగా భరోసానిచ్చారు. అంతటితో ఆగకుండా ఆ కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బొద్దుల అఖిల జీవితం చిన్ననాటి నుంచే విషాదాలతో నిండిపోయింది. అఖిల తల్లి,తండ్రి బొద్దుల శ్రీనివాస్ రెండేళ్ల వయసులోనే దూరమై కన్నవారి ప్రేమను కోల్పోయి అనాధలాగా మిగలాగా అప్పటి నుంచి నాయనమ్మ స్వరాజ్యం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ అఖిలను అల్లారుముద్దుగా పెంచి పోషించింది. తనకు ఉన్నదంతా మనవరాలి భవిష్యత్తేనని భావించి, ఆమె చదువుకు అండగా నిలిచింది. నాయనమ్మ ప్రోత్సాహంతో చదువులో రాణించిన అఖిల కాట్రపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ప్రస్తుతం వరంగల్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ విద్యాసంస్థలో ఉన్నత విద్య అభ్యసిస్తోంది. ఇలాంటి సమయంలో నాయనమ్మ స్వరాజ్యం మరణించడంతో అఖిలకు దిక్కెవరనే ప్రశ్న ఎదురైంది. తనను కంటికి రెప్పలా కాపాడిన నాయనమ్మ దూరం కావడంతో ఆ బాలిక కన్నీరుమున్నీరైంది.సర్వస్వం నాయనమ్మే అనుకొని బ్రతుకుతున్న అఖిల చివరకు ఆమెకే తలకొరవి పెట్టాల్సిన కన్నీటి సముద్రం లో పడేసాడు దేవుడు అని గ్రామ ప్రజలు పాప ను చూసి కన్నీటి పర్యంతం అవుతున్నారు దీనితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

### అఖిలకు అన్నగా అండగా సమ్మయ్య గౌడ్

అఖిల నాయనమ్మ స్వరాజ్యం మరణవార్త ను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జల్లె యాకంబ్రం, ప్రభాకర్ ద్వారా తెలుసుకున్న కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే కాట్రపల్లి గ్రామానికి చేరుకున్నారు. నాయనమ్మను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అఖిలను పరామర్శించి ధైర్యం చెప్పారు. 'నువ్వు ఒంటరిదానివి కావు.. నీకు ఒక అన్నగా నేను అండగా ఉంటాను. నీ చదువు, భవిష్యత్తు విషయంలో నీకు తోడుగా నిలుస్తాను' అంటూ భరోసానిచ్చారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తక్షణ సహాయం అందించడంతో పాటు బాలిక భవిష్యత్తుపై భరోసా కల్పించారు. గ్రామ పెద్దలు, కుల సంఘం నాయకులతో కలిసి అంత్యక్రియల నిర్వహణలోనూ భాగస్వామ్యమయ్యారు.

### ధనముంటే సరిపోదు.. ఆపదలో ఆదుకునే గుణముండాలి

ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రు నాయక్ మాట్లాడుతూ, కేవలం ధనం ఉంటే సరిపోదని, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే మంచి మనసు ఉండాలని పేర్కొన్నారు. నాయనమ్మను కోల్పోయి అనాథగా మిగిలిన బాలికకు అన్నగా అండగా నిలవడంతో పాటు, ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ సేవాభావాన్ని అభినందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సర్పంచ్ ఎదురబోయిన సురయ్య,జల్లె యాకాంబ్రం మాట్లాడుతూ మన కేసముద్రం లోనే కాకుండా మండలం లోని అన్ని గ్రామాల్లో ఏ కాదుభీదవాడి ఇంట్లో విషాదం జరిగినా, ఆపదలో ఉన్నా సమ్మిగౌడ్ దృష్టికి తీసుకెళ్లండి అనే రీతిలో సమ్మిగౌడ్ సేవలు ఉన్నాయని,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న సమ్మన్న సేవలు మరువలేనివి అన్నారు..అఖిలకు భవిష్యత్తులోనూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. నాయనమ్మను కోల్పోయిన బాలికకు ఆప్యాయతను పంచుతూ, ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ స్పందనపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య ఉపసర్పంచ్ షాగంటి యాదగిరి, సిరికొండ మల్లయ్య, పుట్ట ప్రభాకర్, జాటోత్ లక్ష్మణ్, రుద్ర యాదగిరి, దాసరి శ్రీనివాస్, బేతూ సత్యం, సాంబారి వీరాస్వామి, కర్పూరపు వెంకటేశ్వర్లు, నల్లగొప్పుల సాయిలు, బోదాసు చంద్రయ్య, సిరికొండ వెంకన్న, అడప రవీందర్, ఓర్సు ముత్తయ్య, నాయిని స్వామి, యెడల్లి దేవరాజు,దేవులపల్లి కట్టయ్య,జినుకల శ్రావన్, నూణావత్ మాను, పాలికోజు బీష్మచారి మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పద్మశాలి కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బోయ శ్రీనివా సులు



**నారాయణపేట అక్టోబర్ 17:** రాజీమార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఎంతో సమర్థవం తమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నా రు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కోఆర్డినేషన్ మరియు పోలీస్ సమావే శంలో ఆయన మాట్లాడు తూ డిసెంబర్ 12న నిర్వహించనున్న నాలుగోవ జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల జిల్లా అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచిం చారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సెప్టెంబర్ 12న నిర్వహిం చిన జాతీయ లోక్అదా లత్లో రాజీమార్గం ద్వారా మొత్తం 5,552 కేసులను పరిష్కరించి, నారాయణ పేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 23వ ర్యాంకు సాధించింద ని తెలిపారు. ఈ విజయా నికి కృషి చేసిన న్యాయ మూర్తులు, పోలీసు అధికారులు, సంబంధిత సిబ్బందిని అభినందిం చారు. డిసెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, నెగోషియ బుల్ ఇన్స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ (ఈపీ) కేసులు, సైబర్ నేరాల కేసులు, నాన్-బెయి లబుల్ వారెంట్ ఖైదీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి (ఎన్టీడబ్ల్యూ) కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించా రు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కార ప్రక్రియను యథావిధిగా కొనసాగించాలని తెలిపా రు.ఈ సమావేశంలో కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ప్రియాంక, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డాక్టర్ . వినీత్ కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కం సీనియర్ సివిల్ న్యాయమూర్తి వింధ్యానాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనగణన-2027 ఫేజ్-2 శిక్షణా కార్యక్రమం...

# జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్




**ఖమ్మం, అక్టోబర్ -17: లోకల్ గైడ్ :** జనగణన-2027 ప్రక్రియలో భాగంగా జిల్లా పంచాయతీ రీసోర్స్ సెంటర్ (ఞా=జ) భవనం నందు చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు రెండు రోజులు నిర్వహించిన ఫేజ్-2 శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్ అన్నారు. రాబోయే ఫిబ్రవరి 2027 లో జరగనున్న జనగణన క్షేత్రస్థాయి విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ, శిక్షణా తరగతులకు హైదరాబాద్‌లోని సెన్సస్ డైరెక్టరేట్ కార్యాలయం నుండి సెన్సస్ అధికారులు హిమవర్ష, రాజు ముఖ్య శిక్షకులుగా హాజరై, శిక్షణ ఇచ్చినట్లు అన్నారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, ఖమ్మం కార్పొరేషన్ పరిధికి చెందిన చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనగణన విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. జనగణన-2027 ప్రక్రియ దేశ ప్రగతికి, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమైనదని అన్నారు. ఫిబ్రవరి 2027 లో జరిగే జనగణన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సేకరించాల్సిన వివరాలు, ఫారాల నమోదు, మొబైల్ యాప్ / పోర్టల్ వినియోగం, చార్జ్ రిజిస్టర్ల నిర్వహణ తదితర సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కా ప్రణాళికతో, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏవైనా సందేహాలుంటే ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రణాళిక విభాగ అధికారులు, సంబంధిత మండల, మున్సిపల్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-దగ్గు, జ్వరం, డెంగ్యూ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై..డాక్టర్ సుకుమార్ సూచనలు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** వాతావరణంలో మార్పుల నేపథ్యంలో ప్రబలుతున్న డెంగ్యూ, దగ్గు, జ్వరం వంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సుకుమార్ సూచించారు. వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉండటం వల్ల డెంగ్యూ కేసులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రతి వారం ఒకసారి డ్రై డే పాటించి నిల్వ నీటిని తొలగించాలని కోరారు. దోమ కాటు నుండి రక్షణ పొందేందుకు పూర్తి చేతులు ఉన్న దుస్తులు ధరించాలని, దోమ తెరలు, కాయిల్స్ వాడాలని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే సొంత వైద్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, వైరల్ జ్వరాల నుండి రక్షణకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులను తరచుగా సబ్బుతో కడుక్కోవాలని, మాస్క్ ధరించాలని, చల్లని పదార్థాలు, దుమ్ము, ధూళికి దూరంగా ఉండాలని తెలిపారు. తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని, పరిశుభ్రమైన వేడి ఆహారాన్ని తీసుకోవాలని, బయట ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోగ నిరోధక శక్తిని పెంచేందుకు పండ్లు, కూరగాయలు, తాజా ఆహారం ఎక్కువగా తీసుకోవాలని, తగినంత నీరు తాగాలని కోరారు. పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ సుకుమార్ తెలిపారు.

# పూలనే దేవతగా పూజించే పండుగ బతుకమ్మ

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** ప్రకృతిలో లభించే పూలనే దేవతగా ఆరాధించే తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక "బతుకమ్మ పండుగ" అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహరా, ట్రైనీ కలెక్టర్ సచిన్ బసవరాజ్ కలిసి పాల్గొని, గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బతుకమ్మ సంబరాలను ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల వైవిధ్యానికి ప్రతిరూపమైన బతుకమ్మ పండుగ మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళల విశేష భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ వేడుకలు సాంస్కృతిక ఐక్యతను, సామాజిక సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కాంతారావు, జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో ) జయసుధ, జిల్లా పౌర సంబంధాల అధికారి ( డిపిఆర్ఓ) చెన్నమ్మ, సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా ఉద్యోగులు మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పీఆర్టీయూ రాష్ట్రస్థాయి నాయకత్వంలోకి వేణుమాధవరావు

**రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక.. ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల పరిష్కారమే లక్ష్యమని వెల్లడి**



**కారేపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని బాజుమల్లాయిగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న వేణుమాధవరావు పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శనివారం ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఉపాధ్యాయులకు అందాల్సిన బెనిఫిట్స్‌ను సాధించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని వేణుమాధవరావు స్పష్టం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## ఎస్ఐఆర్ పురోగతి, క్లెయిమ్స్ అభ్యంతరాలపై సమీక్ష




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 17 లోకల్ గైడ్ :** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి హైదరాబాద్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పురోగతితో పాటు క్లెయిమ్స్ అభ్యంతరాల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్, సంబంధిత అధికారులకు నిర్దేశించిన మార్గదర్శకాలు సూచనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఎన్. వై. గిరి, ప్రో డిప్యూటీ కలెక్టర్ శ్రీ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ ప్రదేశంలో నిత్యం విష్ణు సహస్రనామ పారాయణం

వికాస తరంగిణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు



**ఖమ్మం : లోకల్ గైడ్:** నగరంలోని కొత్తగూడెం -- అల్లిపురం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు వికాస తరంగిణి ఖమ్మం బృందం ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు తెలిపారు . ఈ నెల 12న ఆలయ శంకుస్థాపన సందర్భంగా ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు సుమారు 200 మంది భక్తులతో 11 సార్లు సహస్రనామ పారాయణం నిర్వహించినట్లు పేర్కొన్నారు . ఆలయ నిర్మాణం పూర్తై విగ్రహ ప్రతిష్ఠ జరిగే వరకు ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు . భక్తులు , ఆసక్తి ఉన్నవారు ఈ సామూహిక పారాయణంలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు . పుట్టినరోజులు , వివాహ వార్షికోత్సవాల సందర్భంగా కుటుంబ సమేతంగా పాల్గొనవచ్చని తెలిపారు . ఆసక్తి ఉన్నవారు ఖమ్మం జిల్లా పరిషత్ సెంటర్‌లోని పోలా జ్యూస్ లేదా వికాస తరంగిణి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు .

## శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు

ఘనంగా నిర్వహిస్తున్న

శ్రీ నవదుర్గా ఉత్సవ కమిటీ

అమ్మవారికి ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్న ప్రసాదాల వితరణ



**ఖమ్మం అక్టోబర్ 17: లోకల్ గైడ్ :** ఖమ్మం పాకబండ బజార్ బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీ నవ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయని. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, భవానీ స్వాములతో బజన కార్యక్రమం నిర్వహించడంతో పాటు భక్తులకు మరియు భవానీ స్వాములకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నవదుర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ కడవంచి బిచ్చాపతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను చాటుతాయని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. శ్రీ నవదుర్గా ఉత్సవ కమిటీ బేడ బుడగ జంగాల కాలనీ 4వ వార్షికోత్సవం వైస్ చైర్మన్ పస్తం తిరుపతిరావు, సిరిగిరి కృష్ణంరాజు, సాయి, మణికంఠ, చెర్రీ, తరుణ్, యస్.సాయి, దుర్గా, భవానీ, అన్నపూర్ణ, చాముండేశ్వరి, మారేమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 22న అమీన్ పూర్ పెద్ద చెరువు వద్ద అమ్మవారి మహా శోభాయాత్ర..హరీష్ రావుకు ఆహ్వానం

అమ్మవారి శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హరీష్ రావు..తుమ్మల పాండురంగారెడ్డి ఆహ్వానం



**పఠాన్ చేరు, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** అమీన్ పూర్ పెద్ద చెరువు వద్ద అక్టోబర్ 22వ తేదీ గురువారం సాయంత్రం నిర్వహించనున్న శ్రీ దుర్గాభవాని అమ్మవారి మహా శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. గత 17 సంవత్సరాలుగా తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్ పూర్ లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది శోభాయాత్రకు ఆహ్వానించగా హరీష్ రావు సానుకూలంగా స్పందించారు. “నేను ఒకసారి మాట ఇస్తే ఖచ్చితంగా నిలబెట్టుకుంటాను, తప్పకుండా వస్తాను” అని హామీ ఇస్తూ శోభాయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ..22వ తేదీ సాయంత్రం జరిగే మహా శోభాయాత్రలో వివిధ ప్రాంతాల కళాకారుల ప్రదర్శనలు, భజనలు, కోలాటాలు, ఆటపాటలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగుతుందని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ కౌన్సిలర్ కృష్ణ, బిజిలి రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, పలువురు నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి బతుకమ్మ సంబరాలకు సర్పంచ్ టోనీ భారీ ఏర్పాట్లు!

పెద్ద చెరువు ప్రాంగణం రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ..

ఆడపడుచుల ఆనందమే లక్ష్యంగా ప్రత్యేక సదుపాయాలు



**కారేపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లిలో ఈసారి బతుకమ్మ సంబరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద చెరువు ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తూ, బతుకమ్మ ఆడేందుకు వచ్చే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు. పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యమిస్తూ కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంగా పండుగ జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కారేపల్లి ప్రజలందరికీ చిరస్మరణీయంగా నిలిపేలా ప్రతి అంశాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సర్పంచ్ టోనీ, “మన ఆడపడుచుల ఆనందమే మా ఆనందం” అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఈసారి కారేపల్లి బతుకమ్మ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

# దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదులో అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి:
- కలెక్టర్లకు సీఈఓ సుదర్శన్ రెడ్డి ఆదేశం





**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ ) సుదర్శన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ఎస్ఐఆర్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8లకు సంబంధించిన దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి, పరిశీలన వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరగా పూర్తి చేసి, అవసరమైన వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు) నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి వద్దే స్వీకరించాలన్నారు. అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన వారి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హుల నమోదు లేదా డూప్లికేట్ వివరాలు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాల రికార్డులను భౌతిక పత్రాల (ఫీజికల్ ఫామ్స్ ) రూపంలో సక్రమంగా భద్రపరచాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగానే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేపట్టాలని సీఈఓ సూచించారు. ఎమ్మెల్సీ దరఖాస్తులతో పాటు సమర్పించిన ఒరిజినల్ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి.. నకిలీ, తప్పుడు మరియు డూప్లికేట్ దరఖాస్తులు లేకుండా అర్హతలను మాత్రమే ఖరారు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ వాసు చంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నెమత్ హాలీ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కల్లూరు సర్పంచ్ చెక్ పవర్ ఫ్రీజ్‌పై సుంకేట పోశెట్టి ఆవేదన

ఎస్సీ సర్పంచ్‌పై వివక్ష చూపుతున్నారంటూ ఆరోపణలు..

చెక్ పవర్ పునరుద్ధరించాలని డిమాండ్.



**నిర్మల్ : లోకల్ గైడ్:** నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని కల్లూరు గ్రామ సర్పంచ్ పెంట దశరత్ చెక్ పవర్‌ను ఆరు నెలల పాటు నిలిపివేయడంపై బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకేట పోశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కల్లూరులో చేపట్టిన నిరసన దీక్ష లో ఆయన పాల్గొని ప్రసంగించారు.స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ జిల్లా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి సర్పంచ్, ఉపసర్పంచ్ చెక్ పవర్‌ను ఫ్రీజ్ చేయించారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా పోశెట్టి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు పరిపాలనపై పూర్తి అవగాహన లేకపోవడంతో తెలిసీ తెలియక కొన్ని పొరపాట్లు జరిగే అవకాశం ఉందన్నారు. అలాంటి సందర్భాల్లో సంబంధిత సర్పంచ్‌ల నుంచి వివరణ కోరడంతో పాటు, ఆరోపణలపై న్యాయబద్ధంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగినట్లు తేలితే మరోసారి అలాంటివి పునరావృతం కాకుండా హెచ్చరించాల్సిన అవసరం ఉందన్నారు. కల్లూరు సర్పంచ్ దశరత్ తనపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇచ్చినప్పటికీ, ఆయన చెక్ పవర్‌ను ఆరు నెలల పాటు నిలిపివేయడం సమంజసం కాదని పోశెట్టి అభిప్రాయపడ్డారు. ఎస్సీ వర్గానికి చెందిన సర్పంచ్ కావడం వల్లే వివక్ష చూపుతున్నారనే అనుమానం కలుగుతోందని ఆరోపించారు. ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న ఇతర సర్పంచ్‌లపై ఆరోపణలు వచ్చినప్పుడు చర్యలు తీసుకోకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు.సర్పంచ్ దశరత్ సమర్పించిన బిల్లులపై సంబంధిత అధికారులు సంతకాలు చేసినట్లయితే, ఆ వ్యవహారంలో అధికారుల బాధ్యతను కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, కల్లూరు సర్పంచ్ చెక్ పవర్‌ను తిరిగి పునరుద్ధరించాలని అధికారులను కోరారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకపోతే బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సుంకేట పోశెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘం జాతీయ నాయకుడు గంగాధర్ గైక్వాడ్, పీఎసీఎస్ చైర్మన్ సాయిరాం అంబేకర్, శంకర్ గోరేకర్, అనిల్ గురుకర్, బీవీఎం నాయకులతో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి: అదనపు కలెక్టర్ వెంకటాచారి





**కలెక్టరేట్, వికారాబాద్: లోకల్ గైడ్ బ్యూరో ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వెంకటాచారి అధికారులను ఆదేశించారు. 2026--27 వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ప్రభుత్వ నిబంధనల ప్రకారం 7 రకాల సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్ చెల్లిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. బోనస్ లభించే సన్న రకాలు: ఆర్.ఎన్.ఆర్ 15048, తెలంగాణ సోనా, కె.ఎన్.ఎమ్ 1638, హెచ్.ఎమ్.టి సోనా, కె.ఎన్.ఎమ్ 7715, బి.పి.టి 5204 (సాంబ మసూరి), జైశ్రీరామ్, డబ్ల్యూ.జి.ఎల్ 44 (సిద్ధు). జిల్లా వ్యాప్తంగా మొత్తం 140 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో 118 దొడ్డు రకం, 22 సన్న రకం కొనుగోలు కేంద్రాలు ఉంటాయన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 2 లారీలు, 10 మంది హమాలీలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరి మౌలిక వసతులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సుమారు 45 రోజుల పాటు కొనసాగుతుందని, ఈ నేపథ్యంలో కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి. రాబోయే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని ఎండ, వర్షాల నుంచి ధాన్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలి. జిల్లా సహకార అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘ అధికారుల సమన్వయంతో టార్పాలిన్లు, తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలి. ప్రతి కొనుగోలు కేంద్రానికి కనీసం 20 టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలి. ధాన్యం తడవకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.కొనుగోలు కేంద్రాల వద్ద సన్న రకం ధాన్యాన్ని సులభంగా గుర్తించేందుకు సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని, సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభం భారతీయ పత్తి సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ మొదటి వారంలో జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ వెల్లడించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు అందాయని తెలిపారు. క్వింటాల్ పత్తికి మద్దతు ధర: రూ. 8,667 ప్రాంతాల వారీగా పత్తి కొనుగోలు కేంద్రాలు: పరిగి: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, రాకంచెర్ల కాటన్ మిల్స్, నరసింహ కాటన్ మిల్స్. తాండూరు: శుభం ఇండస్ట్రీస్, మారుతి ఇండస్ట్రీస్, బాలాజీ కాటన్ ఇండస్ట్రీస్. వికారాబాద్: ధరణి కాటన్ మిల్స్, సాయిబాబా అగ్రోటెక్, అయ్యప్ప కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్. కొడంగల్: విజయ ఇండస్ట్రీస్. కోట్ పల్లి: సుమిత్ర కాటన్ మిల్, సాయిబాబా కాటన్ అగ్రో ఇండస్ట్రీస్. దారూర్: శ్రీ సాయిబాబా అగ్రో కమోడిటీస్. మర్పల్లి: అయ్యప్ప కాటన్ ఇండస్ట్రీస్. పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ముందే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి కవిత, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నరసింహ, తహసీల్దార్ గణపతి, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘ ప్రతినిధి శ్యాంసుందర్, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్, జిల్లా సహకార అధికారి కె. నాగరాజన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద జానంపేటలో వైభవంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు

కుంకుమార్చన,చండీ హోమం.. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా షాద్‌నగర్ పట్టణ పరిధిలోని పెద్ద జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.భక్తి పారవశ్యంతో కొనసాగిన ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కుంకుమార్చన,చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మండప పూజ,కుంకుమార్చన,హోమం, చండీ హోమం తదితర కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ సాగిన పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దంపతులు

పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలోనూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో భక్తిభావం, సేవాభావం, ఐక్యతను చాటిచెబుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి,యుగేందర్,నందకిషోర్,బచ్చలి నరసింహులు,జూపల్లి శంకర్,పాలమాకుల చెన్నయ్య,పోమాల్ పల్లి సర్పంచ్ సప్న భూపాల్ రెడ్డి,కంటెస్టెడ్ కౌన్సిలర్లు నక్కల వెంకటేష్ గౌడ్,రాజేందర్ సింగ్,మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,అడ్వకేట్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రాజు,నాయకులు అల్లాడ శేఖర్,ప్రభాకర్,దినేష్ సాగర్,శివ,తదితరులు పాల్గొన్నారు.

## గేట్ కారేపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సర్పంచ్ పూసం ఎల్లయ్య ఆధ్వర్యంలో వేడుకలు..

సంప్రదాయబద్ధంగా పాల్గొన్న గ్రామ మహిళలు



**కారేపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్) :** మండలంలోని గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి కె. అనూష, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది, గ్రామ మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సంప్రదాయ వేడుకలను నిర్వహించడం ద్వారా తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించవచ్చని తెలిపారు. గ్రామ మహిళల భాగస్వామ్యంతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

# సార్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి!

**-- ఏఐఎస్ఎఫ్, ఐఫ్ ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితుల డిమాండ్**

**ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్**







**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీసే విధంగా కొనసాగుతున్న సార్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితులు తీవ్రంగా డిమాండ్ చేశాయి. ఓటరు జాబితాల్లో జరుగుతున్న అక్రమాలపై వస్తున్న తీవ్ర ఆరోపణలపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, బాధ్యులైన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ డిమాండ్లతో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితుల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, రాజ్ భవన్ ముట్టడికియత్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు. రాజ్ భవన్ ముట్టడి సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి, యువజన నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి దబీర్‌పురా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన ఓటు హక్కును, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు అణచివేత ధోరణి అవలంబించడం దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణే మా లక్ష్యం! కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అప్రజాస్వామిక విధానాలను విరమించుకోవాలని, సార్ ప్రక్రియను పూర్తిగా రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల పెంటయ్య తల్లి బాలమ్మ మృతి

నివాళులర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట్ మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల పెంటయ్య తల్లి రావుల బాలమ్మ (90) మృతి చెందిన విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం ఎక్లాస్‌ఖాన్‌పేట్ గ్రామానికి చేరుకుని బాలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రావుల బాలమ్మ మృతి తీరనిలోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రావుల పెంటయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రావుల పెంటయ్యకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య యాదవ్, జగదీశప్ప, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, శ్రీధర్ రెడ్డి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు..

## ఏడవ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు భక్తులకు దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు

**-అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి..గ్రేటర్ హైదరాబాద్**

**-బిఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్**




**సైబరాబాద్, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఈ పవిత్రమైన రోజున అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి ఉమ్మడి మూడు డివిజన్ల ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మీకు, మీ కుటుంబ సభ్యులకు దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, దుర్గామాత దయతో ప్రతి ఇంటా సిరి సంపదలు వెల్లివిరియాలని, అమ్మవారి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి భావంతో జరుపుకోవాలని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన ఈ పండుగ సందర్భంగా అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ మేలు జరగాలని ఆయన ప్రార్థించారు.

# షాద్‌నగర్ - హేమాజీపూర్ ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలని ఆర్టీసీ డీఎం కు వినతి

**వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి**



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్ నుండి బూర్గుల మీదుగా హేమాజీపూర్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించి, వాటి సంఖ్యను పెంచాలని బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ (ఐవీ)కు వినతిపత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి కంటే ముందు ఈ రూట్‌లో ప్రతి గంటకు ఒక ట్రిప్పు బస్సు నడిచేదని గుర్తుచేశారు. ఆ తర్వాత బస్సుల సంఖ్యను తీవ్రంగా తగ్గించడంతో విద్యార్థులు, నిత్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గతంలో మాదిరిగానే బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి చింతగూడెం సర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఇళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు!

**జీవో 111తో అనుమతుల ఇబ్బందులు..**

**ఇప్పుడు ఇళ్ల కూల్చివేతలా**

**బాధితులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నేత కొనమొల్ల శ్రీనివాస్.. న్యాయం జరిగే వరకు పోరాటం**





**శంషాబాద్. అక్టోబర్ 17(లోకల్ గైడ్ :-**కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేయడం అన్యాయమని శంషాబాద్ 119వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ అన్నారు. జీవో 111 కారణంగా నిర్మాణ అనుమతుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు, మరోవైపు ఇళ్ల కూల్చివేతలతో మరిన్ని కష్టాలు తెచ్చిపెట్టడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. శనివారం ఉదయం శంషాబాద్ డివిజన్‌లో జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన ఇళ్ల కూల్చివేతల విషయం తెలుసుకున్న ఆయన ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలిచారు. టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కూల్చివేతలను అడ్డుకుని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విమానాశ్రయ నిర్మాణం కోసం స్థానికులు వందలాది ఎకరాల భూములను ప్రభుత్వానికి అప్పగించి త్యాగం చేశారని గుర్తుచేశారు. భూములకు వచ్చిన పరిహారంతో పాటు జీవితకాలం కష్టపడి సంపాదించిన సొమ్మును వెచ్చించి ఇళ్లు నిర్మించుకుంటే ఇప్పుడు వాటిని కూల్చివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు జీవో 111తో నిర్మాణ అనుమతుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతుంటే, మరోవైపు నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేస్తే పేదలు తమ కుటుంబాలతో ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతలు జరగలేదని పేర్కొన్న ఆయన, ఇప్పుడు ఇళ్లు కోల్పోతే సామాన్యులు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇంటి పన్నులు, నల్లా పన్నులు చెల్లిస్తున్నామని, భవన నిర్మాణ అనుమతుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని బాధితులు చెబుతున్నారని తెలిపారు. ఇన్ని ఖర్చులు భరించిన తర్వాత కూడా ఇళ్లను కూల్చివేస్తే పేద, మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఏమిటని నిలదీశారు. శంషాబాద్ అభివృద్ధి చెందకూడదా? ఇక్కడి ప్రజలు ప్రశాంతంగా జీవించకూడదా? అని ప్రశ్నించారు. పేదల ఇల్లు కేవలం ఇటుకలు, సిమెంట్‌తో నిర్మించిన కట్టడం కాదని, అది వారి జీవితకాలపు కల అని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు పడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేస్తే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు. కూల్చివేతలకు ముందు బాధితుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి, చట్ట నిబంధనలకు అనుగుణంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానికుల భూములు, ఇళ్ల సమస్యలను పరిష్కరించకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని కొనమొల్ల శ్రీనివాస్ తెలిపారు. ఆయన జోక్యంతో కూల్చివేతలు నిలిచిపోయాయని స్థానికులు వెల్లడించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచి అధికారులను ప్రశ్నించిన శ్రీనివాస్‌పై బాధితులు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమ పక్షాన నిలిచే నాయకుడు కొండంత ధైర్యాన్ని ఇస్తారని పలువురు పేర్కొన్నారు.

# కడియాల కుంట తండాలో గ్రామసభ

**ఎల్ నినో ప్రభావం, నీటి సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన**

**సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ఆధ్వర్యంలో గ్రామసభ**

**పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ ముజామిల్**



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ఫరూక్ నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామంలో శనివారం సర్పంచ్ రాజు నాయకత్వంలో గ్రామసభను నిర్వహించారు. రాబోయే రోజుల్లో వాతావరణంలో వచ్చే మార్పులు, పంటలపై దాని ప్రభావం మరియు నీటి నిల్వల ప్రాముఖ్యతపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు"ఎల్ నినోను అర్థం చేసుకుందాం -- గ్రామాన్ని కరువు నుండి కాపాడుకుందాం." "వాతావరణ మార్పు ప్రభావంపై చర్చ -- రైతు భవిష్యత్తుకు భరోసా."""నీటిని ఒడిసిపడదాం -- పంటలను కాపాడుకుందాం -- ఎల్ నినోను ఎదుర్కొందాం.గ్రామ సభలో చర్చిస్తేనే గ్రామ అభివృద్ధికి మార్గం,ఎల్ నినో అంటే కేవలం వేడి కాదు మన వ్యవసాయంపై గట్టి దెబ్బ. "ఈరోజు చర్చ రేపటి రక్షణ. ఎల్ నినోపై అవగాహన ప్రతి రైతుకు అవసరం.ప్రకృతి హెచ్చరిస్తోంది -- గ్రామసభ స్పందిస్తోంది.వాతావరణంలో మార్పులు సంభవిస్తున్న తరుణంలో నీటి బొట్టు బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలని, సంప్రదాయ నీటి వనరులను కాపాడుకోవాలని గ్రామీణులకు సూచించారు. గ్రామసభ ద్వారానే గ్రామ సమస్యలు పరిష్కారమై అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ముజ్జముల్ సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ఉప సర్పంచ్ తావు సింగ్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీశైలం వార్డు సభ్యులు తావు సింగ్ ప్రియాంక దేవేందర్ దేవీ రవి నాయక్ నీలా భాస్కర్ నాయక్ చాట్ పాట రవీందర్ నాయక్ గోపి నాయక్ జ్యోతి రాజు నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలి

**కార్మికుల వైద్య కష్టాలు తీర్చాలి.. కనీస వేతనాలు అమలు చేయాలి**

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్**



**శంషాబాద్, అక్టోబర్ 17(లోకల్ గైడ్ :-**రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్న నేపథ్యంలో వారి వైద్య అవసరాలను తీర్చేందుకు జిల్లాలో ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేసి నిర్మించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శంషాబాద్‌లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో అనేక పరిశ్రమలు, సంస్థల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని, అనారోగ్యానికి గురైనప్పుడు మెరుగైన వైద్యం కోసం సనత్‌నగర్, నాచారం ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. జిల్లాలోనే మల్టీ స్పెషాలిటీ ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కార్మికుల ఓట్లు కోరే ప్రభుత్వాలు వారి ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా బాధ్యతగా వ్యవహరించాలని, కార్మికుల సమస్యలను ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని అన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సైతం కనీస వేతనాలు సక్రమంగా అమలు కావడం లేదని, ఉద్యోగ భద్రత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కార్మిక హక్కుల సాధన, కనీస వేతనాల అమలు కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశానికి ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దత్తు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పబ్బతి లక్ష్మణ్, తుపాకుల రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనల జోరు.. ఒకేరోజు నాలుగు చోట్ల శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, లోకల్ గైడ్ అక్టోబర్ 17:** నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం ఒకేరోజు నాలుగు ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నెక్కొండలో బతుకమ్మ ప్లాట్ ఫామ్ ప్రారంభం: నెక్కొండ మండల కేంద్రంలోని ఊర చెరువు వద్ద రూ.50 లక్షల సొంత నిధులతో నిర్మించిన బతుకమ్మ సీసీ ప్లాట్ ఫామ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి వేదికలను నిర్మిస్తున్నామన్నారు. పెద్దకోర్పోల్ లో రెండు పనులకు శంకుస్థాపన: అనంతరం నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం, మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ ఉపకేంద్రం వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని, మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. ఖానాపురం మండలంలో వరుస శంకుస్థాపనలు: ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో రూ.10 లక్షలతో మహిళా సంఘ భవనానికి, అలాగే బాలు తండాలో రూ.20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్లు, సర్పంచ్ లు, ఎంపీడీఓ, ఎంఆర్ఓ, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యసేవలు అందించడమే లక్ష్యం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు





**ఖమ్మం, అక్టోబర్ 17: లోకల్ గైడ్ :** రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రమాద మరణాలను తగ్గించడం, బాధితులకు సకాలంలో నాణ్యమైన అత్యవసర వైద్యసేవలు అందించడం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్య ప్రతినిధులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడటంలో ప్రతి ఆసుపత్రి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు పథకాల అమలుపై సూచనలు చేశారు. ప్రమాద వివరాల నమోదు: రోడ్డు ప్రమాద బాధితుల వివరాలు, గాయాల తీవ్రత, ఆసుపత్రిలో చేరిన సమయం తదితర సమాచారాన్ని సంబంధిత అంతర్జాల వేదికలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య శాఖల మధ్య సమన్వయంతో సమాచారాన్ని నమోదు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు సహకరించాలి. నగదు రహిత అత్యవసర వైద్య చికిత్స: ప్రధానమంత్రి రహత్ పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా అత్యవసర చికిత్స నిలిచిపోకుండా, అర్హత నిబంధనల ప్రకారం ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స అందించే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. ఆసుపత్రులు సంబంధిత అంతర్జాల ప్రవేశ సదుపాయాలను తనిఖీ చేసి, బాధితుల గుర్తింపు సంఖ్యలను, చికిత్స నమోదు సంఖ్యలను అనుసంధానం చేస్తూ నిర్ణీత గడువులోగా వైద్య ఖర్చుల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలి. రహ్-వీర్ పథకం: రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు బాధితులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు సహకరించే మంచి మనసున్న వ్యక్తులకు నిబంధనల ప్రకారం రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందించే పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. అర్హులైన వ్యక్తుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, వారి ధ్రువీకరణ ప్రక్రియలో సంబంధిత అధికారులకు సహకరించాలని ఆసుపత్రి యాజమాన్యాలకు సూచించారు. ప్రతి ఆసుపత్రి ఒక బాధ్యతాయుత అధికారిని నియమించుకుని, పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని డా. రామారావు ఆదేశించారు. ఈ పథకాల అమలును కేవలం నమోదు ప్రక్రియగా కాకుండా, విలువైన ప్రాణాలను కాపాడే సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. అన్ని ఆసుపత్రులు సమన్వయంతో పనిచేసి ఖమ్మం జిల్లాను రోడ్డు ప్రమాద మరణాలు తగ్గిన ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్య ప్రతినిధులు, ప్రాజెక్టు నిర్వాహకుడు హరిబాబు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డా. పి. సతీష్, ఆరోగ్యశ్రీ జిల్లా నిర్వాహకుడు పి. శ్రీనివాస్, ఆరోగ్యశ్రీ బృంద నాయకుడు బి. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

డా. డి. రామారావు
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి

## పేట కలెక్టరేట్‌లో అంబరా న్నంటిన బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ ప్రతీక బతు కమ్మ కలెక్టర్ ప్రియాంక.**



**నారాయణపేట అక్టోబర్ 17:** నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. పూల పండుగ బతుకమ్మ మహిళల ఐక్యతకు, ప్రకృతితో మానవ సంబంధానికి ప్రతిరూపం అని జిల్లా కలెక్టర్ ప్రియాంక పేర్కొన్నారు.రంగురంగుల పూలతో అందంగా అలంక రించిన బతుకమ్మలతో కలెక్టరేట్ ప్రాంగణం పూలవనంలా కనువిందు చేసింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సందడి చేయడంతో కలెక్టరేట్ ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీను, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనిల్ కుమార్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడు తూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూల ను పూజిస్తూ మహిళలు సామూహికంగా జరుపుకు నే ఈ పండుగ మన సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నా రు. తెలంగాణ ఆడపడు చుల ఆత్మీయతకు, ఐక్య తకు, సృజనాత్మకతకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందని తెలిపారు. బతుకమ్మ పండుగలో ప్రకృతికి, పూలకు ఇచ్చే ప్రాధాన్యత ఎంతో గొప్ప దని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ రకాల పూలను సేకరించి అందంగా బతు కమ్మలను పేర్చడం మన సంప్రదాయంలోని కళాత్మ కతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రకృతిలో లభించే పూలను పూజించ డం ద్వారా పర్యావరణంపై గౌరవం, ప్రకృతి పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందు తాయని అన్నారు. తరతరాలుగా కొనసాగుతు న్న ఈ పండుగ మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించే గొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ మహిళలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆనందాన్ని, ఆత్మీయతను పంచుతుందని కలెక్టర్ అన్నారు. కుటుంబాలు, సమాజం సుఖసంతోషా లతో ఉండాలని ఆకాంక్షి స్తూ మహిళలు జరుపుకునే ఈ పండుగలో సామూహిక భాగస్వామ్యం ప్రత్యేకతగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు తమసంస్కృతి, సంప్రదాయాలను గౌరవి స్తూ వాటిని భావితరాలకు పరిచయం చేయాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వ హించడం ద్వారా ఉద్యో గుల మధ్య ఐక్యత, సౌహార్ద వాతావరణం మరింత బలోపేతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు మన పండుగలు, సంప్రదాయా లకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం మనందరి బాధ్య త అని తెలిపారు. అనంతరం మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, బతుకమ్మల చుట్టూ వల యాకారంలో తిరుగుతూ నృత్యాలు చేశారు. రంగు రంగుల పూలతో అలంక రించిన బతుకమ్మలు, మహిళల కోలాటాలు, పాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటుతూ నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావర ణంలో కొనసాగాయి.జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఉద్యోగులు, మహిళా సిబ్బందిలో పండుగ ఉత్సాహాన్ని నింపాయి. సంప్రదాయాల పరిరక్షణ, మహిళల భాగస్వామ్యం, సాంస్కృతిక ఐక్యతకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామ రామ్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకాటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్ లు, ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి తదితరులు**



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమగ్ర సన్నాహక సమావేశంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో మన అభ్యర్థి విజయం ప్రభుత్వ పనితీరుకు రెఫరెండం లాంటిదని పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలమంతా కలిసికట్టుగా పనిచేస్తూ సామ రామ్మోహన్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వాటిని అధిగమించి అభ్యర్థి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. పట్టభద్రుల ఓటర్లను నేరుగా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు, ఎన్నికల ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరుతో విపరీతంగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం మోపారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకాటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీచంద్, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, డీసీసీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీధర్,రాయికల్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నాయకులు రఘు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, బీఎల్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

# అవతార్ మెహర్‌బాబా 75వ వసంతోత్సవంలో పాల్గొన్న రామకృష్ణారెడ్డి



**గండిపేట అక్టోబర్ 17 లోకల్ గైడ్ :** నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని శనివారం అనంత పద్మనాభ స్వామి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అవతార్ మెహర్‌బాబా 75వ వసంతోత్సవ వేడుకల్లో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అవతార్ మెహర్‌బాబా జీవిత విశేషాలను, ఆయన ఆధ్యాత్మిక బోధనలను భక్తులకు వివరించారు. ప్రేమ, సేవ, ఆధ్యాత్మికత వంటి విలువలను ఆయన బోధనలు ప్రతిబింబిస్తాయని స్మరించుకున్నారు.నిర్వాహకులు మాట్లాడుతూ, 1952లో అవతార్ మెహర్‌బాబా ఈ ప్రాంతంలో ధ్యానం చేశారని, కొంతకాలం ఇక్కడ నివసించారని తెలిపారు. దీంతో ఈ ప్రాంతానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. మెహర్‌బాబా జీవిత విశేషాలు, ఆధ్యాత్మిక సందేశాలను గుర్తుచేసుకుంటూ భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రావణ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం పెద్దపల్లిలో బిజెవైఎమ్ భారీ రాస్తారోకో**



**పెద్దపల్లి , అక్టోబర్ 17: (లోకల్ గైడ్ ) :** రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బిజెవైఎమ్ నాయకుడు రామగిరి అఖిల్ డిమాండ్ చేశారు. బిజెవైఎమ్ రాష్ట్ర అధ్యక్షుడు కుందా గణేష్ పిలుపు మేరకు, బిజెపి జిల్లా అధ్యక్షుడు కరే సంజీవ్ రెడ్డి సూచనలతో పెద్దపల్లి పట్టణంలో బస్టాండ్ వద్ద బిజెవైఎమ్ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి అఖిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ నోటిఫికేషన్లు లేక, ఉపాధి అవకాశాలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం అమలు చేయాలని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బిజెవైఎమ్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, అనిల్ రావు, శివంగారి రాజేష్, శివసాయి, సాయి సతీష్, గడసి సతీష్, రేండ్ల వేణు, రాజేందర్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీను, కిరణ్, చందు, రాకేష్, ఆకాష్, బండి శ్రవణ్, వేముల శ్రవణ్, నవీన్, బియ్యపు శ్రీనివాస్‌తో పాటు బిజెపి, బిజెవైఎమ్ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ గ్రామపంచాయతీ కార్మికులకు దసరా కానుక

**నూతన వస్త్రాలు పంపిణీ చేసిన సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్**




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** విజయదశమి (దసరా) పండుగ పురస్కరించుకుని కొత్తూర్ మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామపంచాయతీ కార్మికులకు విస్లావత్ బాసు నాయక్ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు దసరా కానుకగా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండుగ వేళ గ్రామపంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి శ్రమ వల్లే గ్రామం స్వచ్ఛంగా అలరారుతోందని కొనియాడారు. వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కారేపల్లికి సీతారామ జలాలు ఎప్పుడు రైతులకు న్యాయం ఏది

**కరువు కష్టాల్లో రైతాంగం.. కారేపల్లి, కామేపల్లికి సాగునీరు అందించాలి -- వైరా అభివృద్ధికి నిధులు కేటాయించాలి: సీపీఐ(ఎం) డిమాండ్**



**వైరా, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్):** సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములిచ్చిన ప్రాంతాలకే సాగునీరు అందకపోవడం బాధాకరమని, కారేపల్లి, కామేపల్లి మండలాలకు తక్షణమే సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏన్కూరు, కొణిజర్ల, వైరా మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చి రైతులను ఆదుకోవాలని కోరారు. శనివారం వైరాలోని బోడేపూడి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భూక్యా వీరభద్రంతో పాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, సీపీఐ(ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కరువు పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం, కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కారేపల్లి రైతులకు సాగునీరు అందించాలి

వైరా నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని నాయకులు కోరారు. ముఖ్యంగా కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి సౌకర్యాలు కల్పిస్తేనే వ్యవసాయం అభివృద్ధి చెంది రైతుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఏన్కూరు మండలం మూలపోచారం పంచాయతీ పరిధిలో పోడు భూముల హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ వివక్ష వద్దు

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ పక్షపాతానికి తావులేకుండా అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని నాయకులు స్పష్టం చేశారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లులేని పేదలకు న్యాయం చేయాలని కోరారు. గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఏన్కూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు హాజరవుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు సంబంధిత మంత్రులు వైరా నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు కోరారు. కారేపల్లి ప్రాంత రైతులకు సాగునీరు, కరువు మండలాల ప్రకటన, గిరిజన రైతుల రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, గ్రామీణాభివృద్ధికి అవసరమైన నిధుల విడుదలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు.

# రామపురం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలి

**అవకతవకలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.. విలేకరుల సమావేశంలో డిమాండ్**



**పెద్దపల్లి: అక్టోబర్, 17: (లోకల్ గైడ్) :** పెద్దపల్లి జిల్లా రామపురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాభివృద్ధి కోసం కేటాయించిన నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టి, నిధుల దుర్వినియోగానికి సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పలువురు విలేకరుల సమావేశంలో అధికారులను కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో నిధుల వినియోగానికి సంబంధించి చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదురవుతున్న అవకతవకలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమగ్రంగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా నిధులు కేటాయిస్తుందని, ఆ నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులపై ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే రామపురం గ్రామపంచాయతీ పరిధిలో నిధుల వినియోగంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

నిధుల వినియోగంపై పారదర్శకత ఏదీ

గ్రామపంచాయతీకి వివిధ పథకాల ద్వారా వచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి కోసం చేసిన ఖర్చులు, పనుల ప్రస్తుత పరిస్థితిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేశారా? చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు, వౌచర్లు, ఇతర రికార్డులు సక్రమంగా ఉన్నాయా? పనుల అంచనా వ్యయం, వాస్తవ వ్యయానికి మధ్య ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్రంగా పరిశీలన జరపాలని సూచించారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించి, రికార్డుల్లో చూపించిన పనులు వాస్తవంగా పూర్తయ్యాయా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో నిర్ధారించాలని కోరారు. నిధుల వినియోగానికి సంబంధించి ఏవైనా అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలితే, అందుకు బాధ్యులైన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి

గ్రామపంచాయతీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, అభివృద్ధి పనుల వివరాలు, నిధుల మంజూరు, ఖర్చుల రికార్డులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని విలేకరుల సమావేశంలో కోరారు. అవసరమైతే ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక విచారణ చేపట్టి, ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విచారణ పేరుతో కాలయాపన చేయకుండా, ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.

అవకతవకలు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలి

గ్రామాభివృద్ధి కోసం కేటాయించిన నిధులు ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలని, వాటి వినియోగంలో ఎలాంటి అక్రమాలకు తావు ఉండకూడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రామపురం గ్రామపంచాయతీ పరిధిలో నిధుల దుర్వినియోగంపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. విచారణలో నిధుల అవకతవకలు నిర్ధారణ అయితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడంతోపాటు, ప్రభుత్వ నిధులకు నష్టం వాటిల్లినట్లు తేలితే నిబంధనల ప్రకారం ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకతను పెంపొందించి, ప్రజలకు వాస్తవాలు తెలియజేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు. రామపురం గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణల వెనుక ఉన్న వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విలేకరుల సమావేశం ద్వారా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# యువ ప్రతిభను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం.

**షార్ట్ ఫిలిమ్స్ ద్వారా సామాజిక చైతన్యం కల్పించాలి**

**తెలంగాణ యువ ఫిల్మ్ మేకర్స్‌కు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు.**





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** రాష్ట్రంలో యువతలో దాగిఉన్న సృజనాత్మకత ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్ -- 2026" కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువతలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఫిల్మ్ మేకర్స్ అవార్డుల కార్యక్రమం యువ దర్శకులు, సృజనాత్మక కళాకారులకు తమ



ప్రతిభను చాటుకునేందుకు గొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ప్రముఖ చలనచిత్ర నిర్మాణ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేతృత్వంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి, స్థానిక యువ ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రెండు నుంచి మూడు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఒక కథను ప్రేక్షకులకు అర్థమయ్యేలా చెప్పడం ఎంతో సృజనాత్మకతతో కూడుకున్నదని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువ ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రస్తుతం అవార్డులు పొందని వారు నిరుత్సాహపడకుండా మరింత ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో గొప్ప దర్శకులుగా, నిర్మాతలుగా ఎదిగే యువతకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు షార్ట్ ఫిలిమ్స్‌ను సమర్థవంతమైన మాధ్యమంగా ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే వర్షాభావ పరిస్థితులు, తాగునీటి కొరత, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వంటి సమస్యలపై ప్రజలను అప్రమత్తం చేసేలా యువ దర్శకులు సందేశాత్మక చిత్రాలను రూపొందించాలని కోరారు. మనుషులు, పశువులు, పక్షులకు అవసరమైన నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి పొదుపు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సృజనాత్మకతతో రూపొందించే ఒక చిన్న చిత్రం కూడా సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపగలదని, యువ ఫిల్మ్ మేకర్స్ తమ ప్రతిభను సామాజిక ప్రయోజనాలకు వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ కళాకారులందరికీ ఉప ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేస్తూ, వారి సృజనాత్మక ప్రయత్నాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలోని రంగుల మాదిరిగానే యువత జీవితాలు కూడా విజయాలతో విరబూయాలని ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దయానంద్, శాసన సభ్యులు నవీన్ యాదవ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ సభ్యులు వెన్నెల గద్దర్, విమలక్క, ఇతర సినీ ప్రముఖులు, కళాకారులు, యువ ఫిల్మ్ మేకర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిబట్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ హెచ్చరిక





**ఇబ్రహీంపట్నం/ఆదిబట్ల, అక్టోబర్ 17( లోకల్ గైడ్ ) :** జీహెచ్‌ఎంసీ శంషాబాద్ జోన్ పరిధిలోని ఆదిబట్ల సర్కిల్--15లో భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. అనుమతులను బేఖాతరు చేస్తూ చేపట్టిన నిర్మాణాలను శనివారం అధికారులు కూల్చివేశారు.ఆదిబట్ల గ్రామ పరిధిలో స్టిల్ట్ ప్లస్ రెండు అంతస్తులకు మాత్రమే అనుమతి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా అదనంగా నిర్మించిన 3వ, 4వ అంతస్తుల అక్రమ నిర్మాణ భాగాలను టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది ప్రత్యేక యంత్రాలతో తొలగించారు. ఈ సందర్భంగా సర్కిల్--15 డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. భవన యజమానులు, డెవలపర్లు జీహెచ్‌ఎంసీ మంజూరు చేసిన ప్లాన్‌కు లోబడి మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, కొనుగోలుదారులు కూడా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించవద్దని, నిర్మాణాలు చేపట్టే ముందు లేదా కొనుగోలు చేసే ముందు అవసరమైన అన్ని అనుమతులు సరిచూసుకోవాలని సూచించారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

## సైబరాబాద్ లో షి టీమ్స్ దూకుడు..

## వారంలో 141 డికాయ్ ఆపరేషన్లు, 62 మంది పట్టివేత

-అసభ్య ప్రవర్తనకు పాల్పడిన 62 మంది అరెస్ట్, 3 వేల మందికి అవగాహన

-సైబరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్..డీసీపీ







**సైబరాబాద్, అక్టోబర్ 17 ( లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత వారం 2026 అక్టోబర్ 09 నుండి 2026 అక్టోబర్ 16 వరకు) చేపట్టిన కార్యకలాపాల వివరాలు ఇలా ఉన్నాయి. సైబరాబాద్ షీ టీమ్స్ బహిరంగ ప్రదేశాలలో 141 డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి అసభ్యంగా ప్రవర్తిస్తున్న 62 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాయి. వారిపై 63 పెట్టీ కేసులు నమోదు చేసి, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. వివిధ మార్గాల ద్వారా మహిళా బాధితుల నుండి 16 ఫిర్యాదులు అందాయి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టియు) 3 పిటా కేసులలో ముగ్గురు బాధితులను రక్షించి 8 మంది నిందితులను అరెస్ట్ చేసింది. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, సిడిఈడబ్ల్యూ సెంటర్ల ద్వారా భార్యాభర్తల వివాదాలలో 52 కుటుంబాలను కలిపేందుకు కృషి చేశారు. నివారణ చర్యల్లో భాగంగా షీ టీమ్స్ సైబరాబాద్ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సుమారు 2,456 మందికి మానవ అక్రమ రవాణా, చైల్డ్ ట్రాఫికింగ్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికులు, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు, ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, సైబర్ క్రైమ్ 1930 తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

## పేట జిల్లా బి జె వై ఎం

జిల్లా ప్రధాన కార్యదర్శి గా ప్రకాష్



**నారాయణపేట అక్టోబర్ 17:** నారాయణపేట జిల్లా బి జ్ వై ఎం ప్రధాన కార్యదర్శి గా డి. ప్రకాష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రకాష్ ను నాగురావు నామాజీ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతు అందరి సహకారంతో యువతను ఏకం చేసి బిజెపిని పటిష్టం చేస్తానని అన్నారు. తనను జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించేందుకు సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి, పాగుడాకుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, బి జె వై ఎం జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ, జిల్లా నాయకులు మదన్ తదితరులు పాల్గొన్నారు

## కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు.. పట్టించుకోని ప్రజాప్రతినిధులు!

ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు మమ్మల్ని గాలికి వదిలేశారు: బాధితుడు

కారంగుల సూరయ్య ఆవేదన



**భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కోతుల సైరం పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మండల కేంద్రానికి చెందిన కరెంగుల సూరయ్య అనే వ్యక్తి ఈ వారం సోమవారం రోజున తన రోజు పనిలో భాగంగా పనులు చేసుకుంటుండగా, ఒక్కసారిగా కోతుల మంద ఆయనపై పడి దాడి చేశాయి. ఈ ప్రమాదంలో సూరయ్యకు తీవ్ర గాయాలవ్వడమే కాకుండా, ఒక చెయ్యి విరగడం (ఫ్రాక్చర్) జరిగింది. ప్రస్తుతం ఆయన తీవ్ర నొప్పితో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా బాధితుడు సూరయ్య విలేకరులతో మాట్లాడుతూ తన ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో కోతులను పట్టుకుని దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గెలిచిన ప్రజాప్రతినిధులు, ఇప్పుడు తమ పరిస్థితిని అసలు పట్టించుకోవడం లేదు" అని మండిపడ్డారు. మండలంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, ఊరిలో సంచరిస్తున్న కోతుల మందను పట్టుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని, తనలాంటి పేదలకు న్యాయం చేయాలని ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా అని స్థానికులు, బాధితుడు ఆరంగుల సూరయ్య డిమాండ్ చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధి లోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 పరిష్కారం, నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించడం, ఓటర్ల నుండి సేకరించిన ధ్రువ పత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కరెంట్.. సాగునీరు ఏదీ

రైతులకు నిరంతర విద్యుత్, సకాలంలో సాగునీరు అందించాలి

రాఘవపూర్ సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా



పెద్దపల్లి , అక్టోబర్ 17:(లోకల్ గైడ్ ) : రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీటిని సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు, రైతులు శనివారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర శాఖ, కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ, పెద్దపల్లి జిల్లా శాఖల పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసనలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు, రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తరచూ విద్యుత్ కోతలు విధిస్తుండటంతో వ్యవసాయ మోటార్ల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా పంటలకు సకాలంలో నీరు అందక నష్టపోతున్నామని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీటిని ముందుగానే విడుదల చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని బీజేపీ నాయకులు అన్నారు. నీటి విడుదలలో జాప్యం వల్ల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సాగుకు అవసరమైన విద్యుత్, నీరు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో తూకం పేరుతో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో రైస్ మిల్లులపై అధికారులు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా, సాగునీరు, ధాన్యం కొనుగోళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీటిని సకాలంలో విడుదల చేసేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, యువ మోర్చా అధ్యక్షుడు రామగిరి అఖిల్, కందుల శ్రీనివాస్, కల్లేపల్లి అంజి, వేణు, కుమార్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠా పట్టివేత

ముగ్గురు నిందితుల అరెస్ట్

1.4 కిలోల గంజాయి, స్కూటీ, మూడు మొబైల్ ఫోన్లు,

రూ.7,000 నగదు స్వాధీనం

నిందితులకు డ్రగ్ టెస్ట్ నిర్వహించగా ముగ్గురికీ పాజిటివ్

ఎస్పి వినీత్




**నారాయణపేట అక్టోబర్ 17 :** జిల్లా పరిధిలో గంజా యి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయా లు, వినియోగాన్ని అరికట్టేం దుకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా, తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ తెలిపారు. ఈ క్రమంలో 17న మక్తల్ పట్టణంలోని రామ్‌లీలా మైదానం వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్కూటీపై వచ్చిన ముగ్గురు వ్యక్తుల ను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించిందనీ ఎస్పి తెలిపారు. పోలీసులు మొత్తం 1.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే గంజాయి రవాణాకు ఉపయోగించిన స్కూటీ, మూడు మొబైల్ ఫోన్లు, రూ.7,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజా యి విలువ సుమారు రూ.60,000 ఉంటుందని తెలిపారు. నిందితులకు డ్రగ్ టెస్ట్ నిర్వహించగా ముగ్గురికీ పాజిటివ్‌గా వచ్చినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఓం అశోక్ కొరాడి, వయ స్సు 22 సంవత్సరాలు, రాయచూర్, కర్ణాటక రాష్ట్రం, రాజశేఖర్ రాంచందర్ హూనరావ్, వయస్సు 60 సంవత్సరా లు, దక్షిణ సోలాపూర్, మహారాష్ట్ర రాష్ట్రం. ఎం.డి. యాసీన్ బందెనవాజ్ మఖాన్ దార్, వయస్సు 37 సంవత్సరాలు, సోలాపూర్, మహారాష్ట్ర రాష్ట్ర కు చెంది న వారని తెలిపారు. ప్రాథ మిక దర్యాప్తు ప్రకారం, నిందితులు మహారాష్ట్ర రాష్ట్రం నుంచి గంజాయిని కొనుగోలు చేసి, రాయచూ ర్ మీదుగా మక్తల్ పట్టణం తో పాటు పరిసర ప్రాంతాల కు తీసుకువచ్చి విక్రయిస్తు న్నట్లు పోలీసులు గుర్తించా రు. ఈ అక్రమ కార్యకలాపా ల వెనుక మరికొందరి ప్రమే యం ఉందా, గంజాయి సరఫరా ఎక్కడి నుంచి జరుగుతోంది, ఈ వ్యవహా రంలో ఆర్థిక లావాదేవీలు ఎలా సాగుతున్నాయనే అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తు న్నారు. ఈ ఘటనకు సంబంధించి మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఖీ×= చీశీ. 428/2026 నమోదు చేసి, చీఖూ చాష్ సెక్షన్ 8(ఎ) తీ/ష 20(ఎ)(అఅ)(దీ), సెక్షన్ 27(ఎ) కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందనీ తెలిపారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి.

డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం వ్యక్తిగత జీవితాలతో పాటు సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, ముఖ్యంగా యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, క్రీడలు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటు పడిన వారు వైద్యులు, నిపుణుల సహాయం తీసుకుని ఆ అలవాటు నుంచి బయటపడాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా, నిల్వ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మక్తల్, టాస్క్ ఫోర్స్ పోలీసులకు అభినందనలు

డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో సమర్థవంతంగా నిఘా ఏర్పాటు చేసి, గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన మక్తల్ సీఐ రామ్ లాల్, మక్తల్ ఎస్ఐ రాజు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పురుషోత్తం, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ అభినందించారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

నార్సింగి సర్కిల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**గండిపేట, అక్టోబర్ 17 (లోకల్ గైడ్):** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నార్సింగి సర్కిల్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు ఉద్యోగుల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇటువంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. పండుగ స్ఫూర్తిని చాటుతూ ఉద్యోగులందరూ ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కార్యాలయ ఆవరణలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, కార్యాలయ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, స్వీపర్లు తదితర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ డిప్యూటీ కమిషనర్ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సద్దుల బతుకమ్మ, విజయదశమి (దసరా) పండగ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్.



**లోకల్ గైడ్ అక్టోబర్ 17 :** మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను జిల్లా లోని మహిళలందరూ ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, ఆదివారం సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 20 విజయదశమి, పండుగను పురస్కరించుకుని జిల్లాలోని మహిళలు ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, చెడుపై మంచి విజయానికి నిదర్శనంగా జరుపుకునే విజయదశమి (దసరా) ప్రజలందరూ ఆనందోత్సాహాలు, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని పేర్కొన్నారు.

## గోవిందుతండాలో భక్తి వైభవం.. మహాలక్ష్మిగా అమ్మవారి దివ్యదర్శనం!

అమ్మ భవాని యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి సేవలు.. యువత భక్తికి గ్రామస్తుల ప్రశంసలు!



**కారేపల్లి, అక్టోబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్):** మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందుతండాలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించగా, భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో మాదారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లాలు మంగ అలియాస్ వీరన్న జ్యోతి, కళ్యాణ్--మౌనిక, నవీన్--సోనీ దంపతులు పీఠాలపై కూర్చొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మ భవాని యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అమ్మ భవాని యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు చేపట్టడం గ్రామ ప్రజలను ఆకట్టుకుంటోంది. యువత భక్తిశ్రద్ధలతో ముందుండి అమ్మవారి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గ్రామపంచాయతీ ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తోంది. యువత ఐక్యతతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ం

## బంట్వారంలో బతుకమ్మ సంబురాలు.

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ.
- ఘనంగా వేడుకలు..ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు.
- సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం.



**లోకల్ గైడ్/బంట్వారం:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు బంట్వారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ నిర్వహించే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. దీంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రకృతితో మానవుడికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఐక్యతకు ప్రతీకగా బతుకమ్మ. బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతాయని మల్లేశం పేర్కొన్నారు. సంప్రదాయ పండుగల నిర్వహణ ద్వారా మన ప్రాంతీయ విశిష్టతను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ వేడుకల్లో మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ



**తుర్కపల్లి ,అక్టోబర్ 17 (లోకల్ గైడ్) :** తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామ ఆడపరచులకు బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి సహకారంతో కల్లూరి ప్రభాకర్ రెడ్డి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బతుకమ్మ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి నాయకులు కల్లూరి కరుణాకర్ రెడ్డి, కల్లూరి వెంకట నరసింహారెడ్డి, కల్లూరి శ్రీనాథ్ రెడ్డి ,కందుకూరి నవీన్ కుమార్ ,వేముల లక్ష్మీ నరసయ్య, కొడపాక పాపయ్య , కొడపాక సోమయ్య, కొడపాక మహేష్ ,వేముల మధు ,గ్రామస్తులు , మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దుర్గామాత ప్రత్యేక పూజలు





**రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ):** రాజేంద్రనగర్ కాటేదాన్ డివిజన్ 116 బాబుల్ రెడ్డి నగర్ లో దేవీ నవరాత్రుల సందర్భంగా అన్న ప్రసాదం కార్యక్రమానికి బిజెపి ఎండోమెంట్ సెల్ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ కలిశెట్టి రాజు స్వామి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ని ముఖ్య అతిథిగా పిలవడం జరిగింది వారితోపాటు అకిమ్ కృష్ణ యాదవ్ దుంపలశ్రీను అన్న సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్ రమేష్ రెడ్డి మధుసూదన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అడికి శివ గోపాల్ నాయక్ కిషన్ నాయక్ అశోక్ అన్న తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
RNI NO. APBIL/2013/50718

## దసరా సెలవుల్లో అప్రమత్తంగా ఉండండి: ఎస్ఐ సాంబమూర్తి

దొంగతనాలు, సైబర్ నేరాల నివారణకు భద్రతా సూచనలు

**భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి) :** దసరా సెలవుల సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటించాలని భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎస్ఐ సాంబమూర్తి సూచించారు. ఈ సందర్భంగా పలు భద్రతా సూచనలు చేశారు ఇంటి భద్రత ఊరికి వెళ్లేటప్పుడు తలుపులకు తాళాలు సరిగ్గా వేయాలి. బంగారం, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి. ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు. సుదీర్ఘ ప్రయాణాలు చేసే వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా పొరుగువారికి సమాచారం అందించాలి. రద్దీ ప్రదేశాల్లో బస్టాండ్లు, మార్కెట్లు, ఆలయాల వద్ద ఫోన్లు, పర్సులు, నగలు జాగ్రత్తగా చూసుకోవాలి. వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపి లాక్ చేయాలి.అని పండుగ ఆఫర్ల పేరుతో వచ్చే నకిలీ లింకులను నమ్మవద్దు. ఓటీపీ, పిన్ నంబర్లు ఎవరికీ చెప్పవద్దు. అత్యవసర సమయంలో డయల్ 112 లేదా 8712658116 నంబర్లను సంప్రదించాలని ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబురాలు.. నేడు ఇబ్రహీంపట్నంలో మహా అన్నదానం

నేడు అయ్యప్ప దేవస్థానం వద్ద ఘనంగా 'మహా అన్నదానం'

కేసీఆర్ హయాంలో మహిళల ఆత్మగౌరవానికి పెద్దపీట

చీరల పంపిణీ నిలిపివేసి పండుగ శోభను తగ్గించారు:

మున్సిపల్ నాయకులు జెర్కోని రాజు లిధ్వజం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17( లోకల్ గైడ్ ) :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ పూట ఆడబిడ్డలను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిరాశకు గురి చేసిందని బీఆర్ఎస్ నాయకులు జెర్కోని రాజు విమర్శించారు. దేవీ శరన్నవరాత్రులు, బతుకమ్మ సంబురాల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప దేవస్థానం వద్ద కొలువుదీరిన దుర్గామాత మండపం ప్రాంగణంలో స్థానిక కౌన్సిలర్ జెర్కోని మమత రాజు ఆధ్వర్యంలో నేడు శనివారం రాత్రి 7 గంటలకు భారీ ఎత్తున 'మహా అన్నదాన' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు... ఈ సందర్భంగా జెర్కోని రాజు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రతి ఏటా కోట్లాది రూపాయలతో నాణ్యమైన బతుకమ్మ చీరలను కానుకగా ఇచ్చి ఆడబిడ్డలను గౌరవించారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం బతుకమ్మ పండుగ నిర్వహణను గాలికొదిలేయడమే కాకుండా, ఆడబిడ్డలకు అందించే చీరల పంపిణీకి పూర్తిగా ఎగనామం పెట్టి వారి ఉత్సాహంపై నీళ్లు చల్లిందని మండిపడ్డారు.తెలంగాణలో వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోవాలని, అన్నదాతలు పాడిపంటలతో సుభిక్షంగా జీవించాలని దుర్గమ్మను వేడుకున్నట్లు తెలిపారు. పట్టణ, పరిసర గ్రామాల ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతోవర్ధిల్లాలని ఆకాంక్షించారు.భక్తి, సేవ, సంప్రదాయ కలయికగా నిర్వహిస్తున్న ఈ మహా అన్నదాన ప్రసాద వితరణలో పట్టణ ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గామాత కృపకు పాత్రులు కావాలని జెర్కోని రాజు విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా శ్రీ దుర్గామాత ప్రత్యేక పూజలు. రాజేంద్ర



**నగర్, ( లోకల్ గైడ్ ):** కాటేదాన్ డివిజన్ లోని లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో దేవీశరన్న నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరణ చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు నిత్యం ప్రత్యేక పూజలు, అన్నదానం ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి అమ్మవారికి పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో లలితా రెడ్డి, శరణమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ- నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట, సంగారెడ్డి కలెక్టరేట్ లో జరిగిన

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి





**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో అన్ని శాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మల చుట్టూ వలయంగా ఏర్పడి ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన బతుకమ్మ పాటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని చేకూర్చాయి. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంగీత,ఐవీనూ లలితా దేవి, కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు సదాశివపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సదాశివపేట లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోనూ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని పూజించే అరుదైన పూల పండుగ బతుకమ్మ తెలంగాణకు ప్రత్యేకమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ పండుగ చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుకా చిరు, కౌన్సిలర్ లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఏడుదొడ్ల వెంకట్ రామ్ రెడ్డి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా పెద్ద సూరారం గ్రామానికి చెందిన ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోడరింగ్ కమిటీ సభ్యుడిగా నియామకం కావడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ తన నియమాకానికి కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇబ్రహీం, ఆర్టిఏ సభ్యుడు కూసుకుంట్ల రాజారెడ్డి, ఏదుళ్ళ మధుసూదన్2 రెడ్డి, జిల్లా విజిలెన్స్ అండ్ మోడరింగ్ కమిటీ సభ్యుడు పాదం అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఊరు కన్నతల్లి లాంటిది... గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం!

ఎన్కతల గ్రామ సర్పంచ్ పటేల్ గారి శ్రీకాంత్ గౌడ్

**లోకల్ గైడ్ / వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి:** వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్‌పేట్ మండలం ఎన్కతల గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడు పటేల్ గౌరీ శ్రీకాంత్ గౌడ్. ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వ్యాపారవేత్తగా, ఆపై గ్రామ సర్పంచ్‌గా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆయన సాగిన జీవిత ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. జననం – బాల్యం – విద్యాభ్యాసం మల్లమ్మ, అశోక్ దంపతుల కుమారుడైన పటేల్ గౌరీ శ్రీకాంత్ గౌడ్ సొంతూరు ఎన్కతల గ్రామం. ఆయన బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం అంతా ఎన్కతలలోనే 1999-20 పూర్తయ్యాయి. సొంతూరి వాతావరణం, అక్కడి ప్రజల కష్టసుఖాలను చిన్నతనం నుంచే దగ్గరగా చూడటం వల్ల గ్రామాభివృద్ధిపై ఆయనకు ప్రత్యేక శ్రద్ధ ఏర్పడింది. విద్యాభ్యాసం అనంతరం వ్యాపార రంగంలోకి ప్రవేశించిన ఆయన, తన కష్టపడే తత్వంతో, నిజాయితీతో ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా గుర్తింపు పొందారు. గ్రామ సర్పంచ్‌గా సేవా ప్రయాణం వ్యాపారంలో రాణిస్తున్నప్పటికీ, సొంత గ్రామానికి సేవ చేయాలనే తపనతో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రజాదరణ : ఎన్కతల గ్రామ ప్రజల సంపూర్ణ మద్దతుతో ఆయన గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. లి అభివృద్ధి పనులు : సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామంలో మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్ల నిర్మాణం, మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం విశేషంగా కృషి చేశారు. ప్రజా సేవ : గ్రామంలోని పేద ప్రజలకు, రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు




అర్హులందరికీ అందేలా పారదర్శకంగా పర్యవేక్షించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు (మార్చి 2022) గ్రామ సర్పంచ్‌గా ఆయన అందించిన సేవలు, నాయకత్వ పటిమ, ప్రజల్లో ఉన్న ఆదరణను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు మరింత బాధ్యతను అప్పగించింది. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యతనిచ్చారు: రైతుల సంక్షేమం:




మార్కెట్ యార్డుకు ధాన్యం తెచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేశారు. మౌలిక సదుపాయాలు: మార్కెట్ యార్డులో తాగునీరు, లైటింగ్ వంటి కనీస వసతులను మెరుగుపరిచారు. గిట్టుబాటు ధర : రైతులకు మద్దతు ధర దక్కేలా, దళారుల ప్రమేయం లేకుండా పారదర్శక విధానాలను అమలు చేశారు. ముగింపు సొంతూరి బడిలో చదువుకున్న ఒక సాధారణ విద్యార్థిగా ప్రారంభమై... సఫలీకృత వ్యాపారవేత్తగా, ఆదర్శ సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎదిగిన పటేల్ గౌరీ శ్రీకాంత్ గౌడ్ ప్రయాణం ఎంతోమంది యువ నాయకులకు మార్గదర్శకం. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజలకు మరింత సేవ చేయాలని నా ఉద్దేశం

# శంషాబాద్ ఇళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు!

జీవో 111తో అనుమతుల ఇబ్బందులు..

ఇప్పుడు ఇళ్ల కూల్చివేతలా

బాధితులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నేత కొనమొల్ల

శ్రీనివాస్.. న్యాయం జరిగే వరకు పోరాటం

**శంషాబాద్. అక్టోబర్ 17(లోకల్ గైడ్ ) :** కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేయడం అన్యాయమని శంషాబాద్ 119వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ అన్నారు. జీవో 111 కారణంగా నిర్మాణ అనుమతుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు, మరోవైపు ఇళ్ల కూల్చివేతలతో మరిన్ని కష్టాలు తెచ్చిపెట్టడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. శనివారం ఉదయం శంషాబాద్





డివిజన్‌లో జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన ఇళ్ల కూల్చివేతల విషయం తెలుసుకున్న ఆయన ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలిచారు. టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కూల్చివేతలను అడ్డుకుని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విమానాశ్రయ నిర్మాణం కోసం స్థానికులు వందలాది ఎకరాల భూములను ప్రభుత్వానికి అప్పగించి త్యాగం చేశారని గుర్తుచేశారు. భూములకు వచ్చిన పరిహారంతో పాటు జీవితకాలం కష్టపడి సంపాదించిన సొమ్మును వెచ్చించి ఇళ్లు నిర్మించుకుంటే ఇప్పుడు వాటిని కూల్చివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు జీవో 111తో నిర్మాణ అనుమతుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతుంటే, మరోవైపు నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేస్తే పేదలు తమ కుటుంబాలతో ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతలు జరగలేదని పేర్కొన్న ఆయన, ఇప్పుడు ఇళ్లు కోల్పోతే సామాన్యులు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇంటి పన్నులు, నల్లా పన్నులు చెల్లిస్తున్నామని, భవన నిర్మాణ అనుమతుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని బాధితులు చెబుతున్నారని తెలిపారు. ఇన్ని ఖర్చులు భరించిన తర్వాత కూడా ఇళ్లను కూల్చివేస్తే పేద, మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఏమిటని నిలదీశారు. శంషాబాద్ అభివృద్ధి చెందకూడదా? ఇక్కడి ప్రజలు ప్రశాంతంగా జీవించకూడదా? అని ప్రశ్నించారు. పేదల ఇల్లు కేవలం ఇటుకలు, సిమెంట్‌తో నిర్మించిన కట్టడం కాదని, అది వారి జీవితకాలపు కల అని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు పడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేస్తే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు. కూల్చివేతలకు ముందు బాధితుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి, చట్ట నిబంధనలకు అనుగుణంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానికుల భూములు, ఇళ్ల సమస్యలను పరిష్కరించకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని కొనమొల్ల శ్రీనివాస్ తెలిపారు. ఆయన జోక్యంతో కూల్చివేతలు నిలిచిపోయాయని స్థానికులు వెల్లడించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచి అధికారులను ప్రశ్నించిన శ్రీనివాస్‌పై బాధితులు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమ పక్షాన నిలిచే నాయకుడు కొండంత ధైర్యాన్ని ఇస్తారని పలువురు పేర్కొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలి

కార్మికుల వైద్య కష్టాలు తీర్చాలి.. కనీస వేతనాలు అమలు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్



**శంషాబాద్, అక్టోబర్ 17(లోకల్ గైడ్ :** రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్న నేపథ్యంలో వారి వైద్య అవసరాలను తీర్చేందుకు జిల్లాలో ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేసి నిర్మించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శంషాబాద్‌లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో అనేక పరిశ్రమలు, సంస్థల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని, అనారోగ్యానికి గురైనప్పుడు మెరుగైన వైద్యం కోసం సనత్‌నగర్, నాచారం ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. జిల్లాలోనే మల్టీ స్పెషాలిటీ ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కార్మికుల ఓట్లు కోరే ప్రభుత్వాలు వారి ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా బాధ్యతగా వ్యవహరించాలని, కార్మికుల సమస్యలను ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని అన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సైతం కనీస వేతనాలు సక్రమంగా అమలు కావడం లేదని, ఉద్యోగ భద్రత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కార్మిక హక్కుల సాధన, కనీస వేతనాల అమలు కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశానికి ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దత్తు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పబ్బతి లక్ష్మణ్, తుపాకుల రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భవ్యతేజ్ ని కి బాక్సింగ్ కిట్టు బహుకరించిన పారిశ్రామిక వేత కేకే. కృష్ణ.

గ్రామీణ క్రీడాకారులకు అండగా నిలుస్తున్న కేకే పౌండేషన్....




**లోకల్ గైడ్ న్యూస్ 17 కొందుర్గ్ :** కొందుర్గ్ మండల కేంద్రానికి చెందిన జిల్లెళ్ళ భవ్య తేజని కి ప్రముఖ పారిశ్రామిక వేత కేకే కృష్ణ , పట్టుదలతో స్వయం కృషితో శ్రమిస్తూ బాక్సింగ్ లో ఇప్పటికే పలు విజయాలను సొంతం చేసుకున్న అమ్మాయికి త్వరలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు ఉన్న నేపథ్యంలోబాగా ఆడి విజయం సొంతం చేసుకోవాలి అని మనస్పూర్తిగా అభిలషిస్తూ నేడు. ఆయననివాసంలోఅమ్మాయికి ,బాక్సింగ్ కట్టును బహుకరించి.తన సేవా గుణాన్ని మరోసారి చాటుకున్నారు ఈ సందర్భంలో భవ్య తేజని తల్లి దండ్రులైన డా జంగయ్య తల్లి పరిమళ రాణి ఆమె సోదరి మణుల ఉన్నారు, ఆమె తండ్రి కేకే కృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## విజేయదశమి సందర్భంగా మహంకాళి యూత్ ఆధ్వర్యం లో వాలీబాల్ టోర్నీ...



**వాజేడు, లోకల్ గైడ్ :-** ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామం లో తేదీ 16-10-2026 నుండి 17-10-2026 వరకు జరిగిన ఈ టోర్నీలో ఎనిమిది టీమ్ లు రాగా విన్నర్ గా శ్రీరామ్ నగర్ టీమ్ మొదటి బహుమతి గెలుపొందగా రన్నర్స్ గా చెరుకురూ గ్రామం టీమ్ రెండవ బహుమతి గెలుపొందడం జరిగినది మూడవ బహుమతి బయ్యారం టీమ్ గెలుపొందేరు ఈ ప్రజేష్ మణి మొదటి బహుమతి మహంకాళి యూత్ 10,000 రూపాయలు అందజేశారు రెండవ బహుమతి ఏ ఎన్ ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా 5000 రూపాయలు మూడవ బహుమతి ఏ ఎన్ ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా బహుమతిగా అందజేశారు అలాగే గెలుపొందిన వారికి షీల్డ్ లు మరియు మెడల్స్ కొత్తగట్టు శ్రీనివాసరావు గారు అందజేశారు ఈ కార్యక్రమంలో చెరుకూరు పంచాయతీ లోని గ్రామస్థులు మహంకాళి యూత్ ఏ ఎన్ ఎస్ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు మత్తు పనియాలకు అలవాటు పడకుండా దేహదారుఢ్య లను పెంపొందించుకుని ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మండల స్థాయిలో కూడా జరపాలని అన్నారు ఈ కార్యక్రమంలో చెరుకూరు గ్రామ పంచాయతీ మహంకాళి యూత్ మరియు చెరుకూరు పంచాయతీ ప్రజలు పెద్దలు అందరూ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సేవ నాణ్యమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

- ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం

- ఐదో రోజు భిక్షాటన కార్యక్రమం.






**లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని, తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఐదో రోజు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారి సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో తొమ్మిది డిమాండ్లను ప్రభుత్వం ముందుంచామని, వాటిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నిర్లక్ష్యం చేయకుండా, వారికి తగిన ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా జేఏసీ అధ్యక్షుడు మహేష్ , డాక్టర్ సౌమ్య, డాక్టర్ మాధురి, డాక్టర్ శివ, డాక్టర్ సౌమ్య హైదర్, రాము గౌడ్, కృష్ణకాంత్ రాజు, ఆనంద్, శ్రీనివాస్ తదితరులతో పాటు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించి, వారి సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499